Air conditions
up to 50 % discount
Daikin lloyd voltas bluestar lg
Samsung carrier kelvinater etc.
COOLERS AVAILABLE
ADITH ELECTRONICS
9000737332, 9246150400
E-MAIL: adithvrc@yahoo.co.in

# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక

MAHESH KUMAR KOVURY CELL:9885824338
STOOP
TAILORS&TEXTILES
SUITING,SHIRTING&READYMADES
MEN'S WEAR&KID'S WEAR
18-3-4,
BESIDE OLD POLICE STATION,
CHATRINAKA

సంపుటి: 3 సంచిక: 153, పేజీలు - 08
శుక్రవారం, ఆగస్టు 25, 2023 వెల: 5 రూ/.
Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

## మీరు లీడర్లు కాదు..
# ఓటర్లు



### - కేసీఆర్ చెబుతోంది అర్థమవుతోందా.?

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) అంబేద్కర్ రాజ్యాంగం ఎందుకు రాశారు.? బలహీన వర్గాలు కూడా రాజ్యాన్ని పాలించాలని మరి క్షేత్రస్థాయిలో అలా జరుగుతోందా.? అసలు అంబేద్కర్ రాసిన రాజ్యాంగం అమలవుతోందా.? అన్నేసి అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన వారు ఆయన బోధించిన విలువలను పాటిస్తున్నారా.? ఆయన సూచించిన విషయాలను అమలు చేస్తున్నారా ? అంటే వీటికి నో అనే సమాధానం వస్తుంది. త్వరలో తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికలు జరగబోతున్న నేపథ్యంలో అధికార భారత రాష్ట్ర సమితి ప్రకటించిన అభ్యర్థుల జాబితాను పరిశీలిస్తే పై విషయమే స్పష్టంగా అర్థమవుతుంది.

**బీసీల జనాభా ఎక్కువ**

వాస్తవానికి తెలంగాణ సమాజంలో బీసీల జనాభా ఎక్కువ. ఆ తర్వాత స్థానంలో దళితులు ఉంటారు. రాజ్యాంగం ప్రకారం చూసుకుంటే సింహభాగం సీట్లు వీరికే దక్కాలి. జనాభా దమాషా ప్రకారం చూసుకున్నా వీరికే అగ్ర తాంబూలం చెందాలి. కానీ వాస్తవ పరిస్థితి అలా లేదు. రాష్ట్రంలో జనాభా నిష్పత్తి పరంగా చూసుకుంటే అతి తక్కువ స్థాయిలో ఉన్నవారికి టికెట్ దక్కడం కేసీఆర్ మార్కు రాజకీయానికి అడ్డంపడుతోంది. టికెట్లలో ఎక్కువగా రెడ్లకు కేటాయించడం, ఆ తర్వాత వెలమలకు దక్కేలా చూడటం కేసీఆర్ పాటించిన టికెట్ల విధానం గతంలో పద్మశాలీలు సమావేశం 6లో ▶

## బ్రిక్స్‌లో 6 దేశాలకు
# కొత్తగా సభ్యత్వం

### - కూటమి బలోపేతం అవుతుందన్న మోదీ



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) బ్రిక్స్ (బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా, సౌతాఫ్రికా) కూటమిలోకి కొత్తగా 6 దేశాలను సభ్యులుగా చేర్చుకున్నారు. దక్షిణాఫ్రికా జోహెన్నెస్‌బర్గ్‌లో జరుగుతున్న బ్రిక్స్ వార్షిక సదస్సులో ప్రస్తుతం చైర్ లో ఉన్న దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రామఫోసా ఈ మేరకు ప్రకటించారు. బ్రిక్స్ కూటమిలో చేరేందుకు 6 దేశాలు (అర్జెంటీనా, ఈజిప్ట్, ఇథియోపియా, ఇరాన్, సౌదీ అరేబియా, యూనైటెడ్ అరబ్ ఎమిరేట్స్) ఇప్పటికే అంగీకారం వ్యక్తం చేయగా ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. బ్రిక్స్ కూటమిని విస్తరించడం ఇది రెండోసారి. ఈ కూటమిలో 2009లో బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా దేశాలు ఉండగా.. 2010లో సౌతాఫ్రికా ఈ కూటమిలో భాగస్వామి అయింది. బ్రిక్స్ కూటమి ప్రపంచంలో 40 శాతం జనాభాకు ప్రాతినిధ్యం వహిస్తుంది. ప్రపంచ జీడీపీలో నాలుగింట ఒక వంతు కంటే ఎక్కువ వాటాను ఈ కూటమిలోని దేశాలు అందిస్తాయి. 2010 తర్వాత బ్రిక్స్ కూటమిని విస్తరించడం ఇదే తొలిసారి. బ్రిక్స్ కూటమిలో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ను చేర్చుకోవడం అభినందిస్తున్నట్లు యూఏఈ అధ్యక్షుడు మహ్మద్ బిన్ జాయెద్ పేర్కొన్నారు. 6లో ▶

## తమిళిసైతో
## కేసీఆర్ ప్రత్యేక భేటీ

- ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి మంత్రిగా ప్రమాణ స్వీకారం
- రాజ్ భవన్ కు వెళ్లిన సీఎం కేసీఆర్
- తమిళిసైతో పలు అంశాలపై చర్చ
- గత కొంతకాలంగా రాజ్ భవన్, ప్రగతి భవన్ మధ్య విభేదాలు 6లో ▶



## పథకాలు లభించని వారికి
# మరో ఛాన్స్



అమరావతి (ప్రశ్న న్యూస్) అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందాలన్నదే సీఎం వైఎస్ జగన్ లక్ష్యంగా చేసుకున్నట్లు తెలుస్తోంది. ఈక్రమంలోనే అర్హులై ఉండి ఏ కారణం చేతనైనా లబ్ధి పొందని వారికి.. ఆయా పథకాలు అందించిన నెలలోపు గ్రామ, వార్డు సచివాలయాల్లో దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించింది వైసీపీ సర్కారు. వెరిఫికేషన్ అనంతరం అర్హులైన వారికి ఆరు నెలల్లో లబ్ధి పొందేలా చర్యలు తీసుకుంటున్నారు. ముఖ్యంగా అర్హులను జల్లెడ పడుతూ మరీ లబ్ధి చేకూరుస్తున్నారు. 6లో ▶

# మంత్రిగా మహేందర్ రెడ్డి ప్రమాణం



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి మంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. రాజ్ భవన్ లో మహేందర్ రెడ్డితో గవర్నర్ తమిళిసై ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి సీఎం కేసీఆర్, మంత్రులు, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈటల రాజేందర్ బర్తఫ్ తో ఓ మంత్రి స్థానం ఖాళీగా ఉంది. ఇప్పుడు ఆ స్థానంలో మహేందర్ రెడ్డిని తీసుకున్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు చెందిన మహేందర్ రెడ్డికి స్థానికంగా మంచి పట్టు ఉంది. 2018 ఎన్నికల్లో తాండూరు నుంచి పోటీ చేశారు. కాంగ్రెస్ అభ్యర్థి పైలట్ రోహిత్ రెడ్డి చేతిలో ఓటమి పాలయ్యారు. ఆ తర్వాత మహేందర్ రెడ్డికి ఎమ్మెల్సీ పదవి ఇచ్చారు. మరోవైపు పైలట్ రోహిత్ రెడ్డి కూడా బీఆర్ఎస్ లో చేరారు. ఆ తర్వాత మహేందర్ వచ్చే ఎన్నికల్లో టికెట్ తనకే కేటాయించాలని కోరారు.అయితే మహేందర్ రెడ్డికి మంత్రి ఇస్తామని చెప్పడంతో ఎమ్మెల్యే టికెట్ వదులుకున్నట్లు తెలుస్తోంది. దీంతో తాండూరు ఎమ్మెల్యే టికెట్ ను సిట్టింగ్ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి ఇచ్చారు. ఈ నేపథ్యంలోనే మహేందర్ రెడ్డిని రాష్ట్ర మంత్రివర్గంలోకి తీసుకున్నారు. అయితే మహేందర్ రెడ్డి 6లో ▶



## ప్రతీకారం వ్యూహంతో
# కాంగ్రెస్ అడుగులు

- కాంగ్రెస్ టికెట్ పై గెలిచి బీఆర్ఎస్ బాటపట్టిన వారిని ఓడించేందుకు ప్రత్యేక వ్యూహం
- గెలిచే గుర్రాలకే కాంగ్రెస్ టికెట్లు - వ్యూహ రచనల్లో సునీల్ కనుగోలు
- పార్టీ ద్రోహం చేసి బీఆర్ఎస్ లో చేరిన 12 మందిపై బలమైన అభ్యర్థులను పోటీలో దించే యోచనలో కాంగ్రెస్ అదిస్టానం.

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ప్రత్యేక తెలంగాణ ఉద్యమాన్ని గౌరవించి రాష్ట్రానిచ్చిన కాంగ్రెస్ పార్టీని వెన్నుపోటు పొడిచి కాంగ్రెస్ టికెట్ పై గెలిచిన శాసన సభ్యులన తన పార్టీలో చేర్చుకొన్న కేసీఅర్ పై అదే పద్ధతిలో గుణపాఠం చెప్పాలని హస్తం పార్టీ వ్యూహ రచనలను సిద్ధం చేసుకుంటుంది. అలాగే తమ పార్టీ తరఫున గెలిచి, బీఆర్ఎస్ లో చేరిన 12 మంది శాసనసభ్యులు కాంగ్రెస్ పార్టీకి చేసిన ద్రోహానికి వచ్చే ఎన్నికల్లో చిత్తు చిత్తుగా ఓడించి తగన గుణపాఠం చెప్పాలనే ఉద్దేశంతో ప్రత్యేక వ్యూహాన్ని రూపొందించి అమలు చేసేందుకు తహతహ లాడుతుంది. అయితే ఎన్నికల వ్యూహాలలో దూసుకుపోతున్న గులాభీ బాస్ బీఅర్ఎస్ అభ్యర్థుల తొలి జాబితలో కాంగ్రెస్ నుండి తమ పార్టీలో చేరిన 12 మంది ఎమ్మెల్యేల్లో 11 మందికి మాత్రమే బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ టికెట్లు ఖరారు చేశారు. ఇక పోతే వచ్చే ఎన్నికల్లో గెలుపు గుర్రాలకే టికెట్లు ఇవ్వాలనే ఉద్దేశంతో ఒకప్రక్క కాంగ్రెస్ పార్టీ సర్వేలు 6లో ▶

## హైదరాబాద్ చుట్టుపక్కల 10వేల ఎకరాలు
# ఆక్రమించిన కేసీఆర్ కుటుంబం

- మహేందర్ రెడ్డికి అపాయింటుమెంట్ ఇవ్వలేదు.. కానీ ఇప్పుడు మంత్రిని చేశారని విమర్శ
- జుట్లు పట్టుకున్నవారు ఇప్పుడు పదవులు పంచుకుంటున్నారని ఆరోపణ
- కొడంగల్ నియోజకవర్గానికి కేసీఆర్ ఏం చేశారని ప్రశ్న
- ఒక్క మాదిగ బిడ్డకు మంత్రి పదవి లేదు
- ఒక్క ముదిరాజ్‌కు ఎమ్మెల్యే టికెట్ ఇయ్యలేదు 6లో ▶



## అల్లుడిపై అనర్హత..
# ఎమ్మెల్యేగా అత్త

- గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డిపై హైకోర్టు వేటు
- తప్పుడు అఫిడవిట్ సమర్పించారంటూ అనర్హత వేటు
- గద్వాల ఎమ్మెల్యేగా డీకే అరుణను ప్రకటించిన హైకోర్టు 6లో ▶



# 'కమ్మ'దనం కరువైన
# తెలుగుదేశం పార్టీ




అమరావతి (ప్రశ్న న్యూస్) తెలుగుదేశం పార్టీకి జీవన్మరణ సమస్య. వచ్చే ఎన్నికల్లో గెలుపు దక్కకపోతే ఉనికి కోల్పోయే ప్రమాదం స్పష్టంగా కనిపిస్తోంది. అందుకే చంద్రబాబు సర్వశక్తులూ ఒడ్డుతున్నారు. అయితే మెయిన్ పిల్లర్ గా భావిస్తున్న వర్గాలే ఇప్పుడు సహాయ నిరాకరణ చేస్తున్నాయి. దీన్ని ఎలా అధిగమిస్తారో చూడాలి. అయితే తెలుగుదేశం పార్టీకి సంక్షోభాలు కొత్త కాదు. ఇలా వచ్చిన ప్రతిసారి కిందా..మీదా పడుతూ అధిగమిస్తూ వచ్చింది. అయితే సంక్షోభం వచ్చిన ప్రతిసారి దాని 6లో ▶

## భారీ వర్షాలతో అల్లాడుతున్న
# హిమాచల్‌ప్రదేశ్

### - చూస్తుండగానే కుప్పకూలిన భవనాలు 6లో ▶



## పరిశ్రమలు వెళ్లిపోవడానికి
# జగనే కారణం

- ఉమ్మడి కృష్ణా జిల్లాలో లోకేశ్ యువగళం పాదయాత్ర
- గన్నవరంలో రచ్చబండ కార్యక్రమం
- వివిధ వర్గాలతో లోకేశ్ మాటామంతీ
- నూజివీడు నియోజకవర్గంలో ప్రవేశించిన పాదయాత్ర... లోకేశ్ కు ఘనస్వాగతం



కృష్ణ (ప్రశ్న న్యూస్) టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ యువగళం పాదయాత్ర 193వ రోజు ఘనంగా జరిగింది. అంపాపురం క్యాంప్ సైట్ నుంచి ప్రారంభమైన పాదయాత్ర... కోడూరుపాడు, వీరవల్లి, రంగన్నగూడెం, సింగన్నగూడెం, మల్లవల్లి, కొత్తమల్లవల్లి మీదుగా నూజివీడు అసెంబ్లీ 6లో ▶

# పేదరికంలో పుట్టి ఉన్నతాధికారిగా ఎదిగి..

**- కష్టాలే పూలబాటగా**
**-పేదరికంపై గెలుపు**
**-చదువుతోనే ఉన్నత శిఖరాలకు**
**-పేదరికాన్ని జయించి సీఐ స్థాయికి ఎదిగి**
**-విధి నిర్వహణలో ఎందరికో స్ఫూర్తి.**
**-పట్టుదల ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగి ఉన్నత స్థానాలకు చేరుకుని**
**-మాదకద్రవ్యాలపై సిఐ విజయ్ కుమార్ ఉక్కు పాదం**
**-ఫ్రెండ్లీ పోలీస్ గా సెబ్ సీఐ విజయ్ కుమార్ విధులు నిర్వహణ.**
**- అక్రమ గంజాయి-మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాలకు అడ్డుకట్ట .**
**- సెబ్ సీఐ విజయ్ కుమార్ పనితీరుపై.గూడూరు ప్రజలు ప్రశంసల జల్లు.**
**-ఉన్నత అధికారుల నుంచి ఎన్నో అవార్డులు, అభినందనలు.**
**-సెబ్ సీఐ విజయ్ కుమార్ పై ప్రత్యేక కథనం..**




నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్) నిరుపేద కుటుంబంలో పుట్టాడు.కూలి పనులకెళ్తూ అక్షరాలు దిద్దాడు. ఒంటిపూట భోజనంతింటూనే గొప్పగా చదివాడు. వ్యవసాయ కూలి పనులు చేస్తూనే భవిష్యత్తు నిర్మించుకున్నాడు. ఉత్తమ విద్యార్థిగా ఉపాధ్యాయుల మన్ననలు పొందాడు. భవిష్యత్తులో ప్రభుత్వం ఉద్యోగం సంపాదించి తన కుటుంబానికి బాసటగా నిలవాలని అనుకున్నాడు.ఓనమాలు దిద్దించినా తల్లిదండ్రులకు అన్నింటిలోనూ సహాయ పడుతూ అన్ని కష్టాలూ ఓర్చుకుని, వాటిని ఎదిరించి పోలీసు శాఖలోఉన్నత స్థాయి అధికారిగా ఎదిగాడు. అతనే గూడూరు సెబ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి.విజయ్ కుమార్. ఆయన జీవిత ప్రయాణం ఒక ప్రస్థానం..సీఐ విజయ్ కుమార్ తల్లిదండ్రులు రోజువారి కూలీలుగా కష్టపడితే వచ్చే ఆదాయమే తన కుటుంబానికి ఆధారం. ఐదుగురు సంతానం. నిరుపేద కుటుంబంలో ఎన్నో కష్టాలను అధిగమించి తల్లిదండ్రులకు తోడుగా సాయం చేస్తూ ఇలాంటి నేపథ్యం నుంచి వచ్చిన కుర్రాడు కష్టపడి చదివి మంచి అధికారిగా ఎదుగుతాడని ఎవరూ ఊహించి ఉండరు. దాన్నే సుసాధ్యం చేసి చూపించాడు సెబ్ సీఐ విజయ్ కుమార్.ప్రభుత్వ పాఠశాలలో, జూనియర్ కళాశాలలోనే చదువు సాగింది. ప్రతి తరగతిలోనూ ఫస్ట్ క్లాసే. ఇదీగాక సెలవు రోజుల్లో కన్నవాళ్లకు సాయపడేందుకు కూలి పనులకెళ్లేవాడు.వృత్తి పట్ల అంకితభావం విధి నిర్వహణలో నిజాయితీ పట్టుదల కృషి తో ఏ శాఖలో నైనా మనం చేస్తున్న ఉద్యోగ వృత్తి సమాజ శ్రేయస్సు కోసమే పునరం కితంఅవ్వాలని ప్రజల పట్ల స్నేహభావం తో మెలిగినప్పుడే సమాజంలో మంచి పేరు ప్రతిష్టలు పొందగలుగుతామ అని, విద్య ద్వారానే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని గూడూరు సెబ్ పోలీస్ అధికారి (సెబ్ సిఐ ) పి.విజయ్ కుమార్ అభిప్రాయపడ్డారు.మాట్లాడుతూ ప్రకాశం జిల్లా చిన్నగంజాం మండలం,కడవకుదురు గ్రామం లో ఒక నిరుపేద కుటుంబం లో పి. డేనియల్, నాగమణి దంపతులకు ఐదుగురు సంతానం .రెండవ సంతానమైన విజయ్ కుమార్ ఊరికి ఐదు కిలోమీటర్లు దూరంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి వరకు విద్యనభ్యసించారు.. ఇంటర్, డిగ్రీ ప్రభుత్వ కళాశాలలో పూర్తి చేశారు. ఐదుగురు సంతానాన్ని రెక్కాడితే గాని డొక్కాడని తమ పేదరిక కుటుంబంలో ఐదుగురు సంతానాన్ని కూలి పనులు చేసి ఒక పూట పస్తులతో గంజి తాగి, రేషన్ బియ్యం తిని, అర్ధాకలితో చదువుకొని ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొన్నామని తెలిపారు. చదువుకునే రోజుల్లో తల్లిదండ్రులకు సహాయకారిగా వారితో పాటు కూలి పనులకెళ్ళి చేతులకు బొబ్బలొచ్చిన వచ్చిన తండ్రి సంపాదన ఏ మూలకు సరిపోకపోవడంతో తాను కూడా కూలి పనులు చేసుకుంటూ, మరోపక్క విద్యాభ్యాసాన్ని కొనసాగిస్తూ, కుటుంబాన్ని పోషించుకుంటూ జీవితంలో చిన్న ప్రభుత్వ ఉద్యోగాన్ని సంపాదించి కుటుంబానికి బాసటగా నిలవాలని నిర్ణయించుకున్నారు. తల్లిదండ్రుల కష్టార్జితాన్ని అనుభవించిన తాను వారి రుణం ఎలా తీర్చుకోవాలనీ,కష్టపడి చదివి గ్రూప్ పరీక్షలుకు కష్టపడి చదివి రాసి ఎక్సైజ్ పోలీసు శాఖలో ఎస్సై ఉద్యోగం పొంది ప్రకాశం జిల్లా లోని పొన్నూరులో రెండు సంవత్సరాలుగాఎస్సైగా విధులు నిర్వహించి , ఎర్రగొండపాలెం లో మరో రెండు సంవత్సరాలు ఎస్ఐగా విధులు నిర్వహించి ఎస్సై నుంచి సర్కిల్ ఇన్స్పెక్టర్ గా పదోన్నతి పొంది గురజాలలో విధులు నిర్వహించారు. గుంటూరు జిల్లా పెదకూరపాడు లో, గుంటూరు టౌన్, వెంకటగిరిలో విధులు నిర్వహించారు. బదిలీపై గూడూరు నియోజకవర్గంలో ప్రస్తుతం సెబ్ సీఐగా విధులు నిర్వహిస్తూ తనకొచ్చే జీతంలో కొంత కుటుంబానికి, కొంత తల్లిదండ్రులకు, కొంత సమాజ సేవకు ఖర్చు చేస్తున్నారు. తన సోదరులను కూడా బాగా చదువుకొని ఉన్నత స్థానాలలో స్థిరపడ్డ తన సోదరులైన అన్న పి శ్రీధర్ లెక్చరర్ గా, తమ్ముళ్లు శరత్ బాబు సీఐగా, అనిల్ కుమార్ ఎస్ఐగా, చెల్లెలు విజయలక్ష్మి గృహిణిగా ఉన్నారు. తన కుటుంబానికి వెలుగు చూపించిన తన తల్లిదండ్రులు పూజనీయులుగాభావించి ముందుకెళుతున్నామని తాము ఈ స్థాయికి రావడానికి తమ కష్టంతో పాటు తమ తల్లిదండ్రులు కష్టం వెలకట్టలేనిదని తమ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసిన తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలిపారు. తమ సంపాదనలో కొంత సమాజ సేవకు ఖర్చు చేసి కష్టపడి చదువుకున్న పిల్లలకు తమ వంతు సాయం అందిస్తూ విధి నిర్వహణలో అంకిత భావంతో అందరికీ ఆదర్శంగా నిలిచి ముందుకు సాగుతున్నారు.ప్రభుత్వ ఉద్యోగాల్లో అత్యధిక ప్రతిభ కనబరిచిన వారంతా పెట్టి పుట్టిన వాళ్లేం కాదు. రోజుకూలీ వరకు కష్టజీవుల కుటుంబాల్లోంచి పుట్టుకొచ్చిన వారే ఈ సిఐ విజయ్ కుమార్ .చిన్నతనంలో పాఠశాలకు దాదాపు ఊరికి 5కిలోమీటర్లు నడుచుకుంటూ వెళుతూ చదువుకున్నారు. చిన్నతనంలోనే అనేక కష్టనష్టాలు, ఒడిదుడుకులను ఎదుర్కొన్నారు. వ్యవసాయ కూలీ పనులకు, ఇసుక పనులకు, పొగాకు పనులకు, వరి నాట్లు పనులకు, ఇంకా పలు రకాల కూలి పనులకు వెళుతూ కుటుంబానికి చేదుడువాదుడుగా కుటుంబ ఎదుగుదలకు ఎంతో కష్టపడ్డారు. చదువుపూర్తయిన తర్వాత 2005 వ సంవత్సరం నుంచి2007వ సంవత్సరం దాకా దాదాపు 2 సంవత్సరాలు ప్రకాశం జిల్లాలోని పెద్ద గొల్లపల్లి గ్రామం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో బయాలజీ స్కూల్ అసిస్టెంట్ టీచర్ గా పనిచేశారు.చదువుకు కలిమితో పని లేదనీ.కష్టపడే తత్వం, సాధించగలనన్న నమ్మకం ఉంటే చాలుననీ నిరూపించిన వాళ్లలో ఈయన ఒక్కరు.ఎందుకంటే జీవితమెంత కష్టమైనదైనా ఇష్టంగా మలుచుకోవడం ఆయన కు తెలుసు కనుక. కష్టం లేకుండా సుఖం దక్కదని ఆయన నమ్ముతారు కనుక. చదువుకుంటూనే కూలి పనులకు వెళ్లారు ఆయన.-కష్టాలు,కలలూ, కన్నీళ్లూ...కష్టాలు,కలలూ, కన్నీళ్లూ కలగలిసిన జీవితం ఈ సిఐ విజయ్ కుమార్ జీవితంఆయన జీవనా ఆధారం. కుటుంబ పోషణ దయనీయ స్థితిలో ఉండేది .ఒకప్పుడు. తండ్రి ఆయనకు వచ్చే ఆదాయం అంతంత మాత్రమే కావడంతో తల్లి చిన్నచిన్న కూలి పనులు చేస్తూ తనవంతు సాయంగా ఆలనాపాలనా చూసుకునేది.చదువుని ఎంతగా ప్రేమించేవారు ఈ విజయ్ కుమార్ తన ఇంట్లో నాన్న, అమ్మ, అన్నయ్య, తమ్ముళ్ళు , చెల్లెమ్మ కష్టాన్నీ అంతే ఆనందంగా ఆయన పంచుకుంటారు ఆయన. పలకా బలపంతో బడికెళ్లినప్పట్నుంచి నుంచి పరీక్షలు రాసే వరకూ చదువూ, ఆయన లోకం. ఇంటికి రాగానే పుస్తకాలు చదవడం, ఒక పూట అన్నం తింటూ కూలి పనులకు వెళుతూ, జీవనం సాగించేవారు.చలించే హృదయం స్పందిస్తుంది. స్పందించే మనసు ఆలోచిస్తుంది. ఆలోచించే విధానం దారి వెతుకుతుంది. లక్ష్యం నిర్దేశించుకొని, గమ్య వైపు అడుగులు వేస్తుంది. విజయం సాధిస్తుంది. అందుకు పట్టుదల, నిర్విరామ కృషి, వెనకడుగు వేయని తత్వం నిండుగా వున్నవారు ఎంతటి లక్ష్యాన్నైనా ముద్దాతారు. ఆచరణలో ఎన్ని అవరోధాలు ఎదురైనా అవలీలగా ఎదుర్కొంటారు. ఎన్ని ఆటంకాలు ఎదురైనా గుండె ధ్కైర్యం చెదరరు. దారులు మూసుకున్నా వెనకడుగువేయరు. నిర్ధోరథకాలను ఎదరించి నిలబడారు. విజేతగా నిలుస్తారు. అలాంటి విజేత గూడూరు సెబ్ సీఐ విజయ్ కుమార్ కుమార్.ప్రజల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న సిఎం జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం మాదక ద్రవ్యాలు, గుట్కా, మద్యం, గంజాయి, ఇసుక , కోడి పందాలు, పేకాట స్థావరాలు, పోరుగు రాష్ట్రాల మద్యం నేరాలమీద ఉక్కుపాదం మోపుతున్నారనితిరుపతి జిల్లా ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి , తిరుపతి జిల్లా అడిషనల్ ఎస్పీ రాజేంద్ర ఆదేశాల మేరకు సెబ్ సీఐ విజయ్ కుమార్ గూడూరు ప్రజల జీవితాలతో చెలగాట మాడుతున్న, మాదక ద్రవ్యాలు విక్రయిస్తున్న వారి గుండెల్లో రైళు పరిగెత్తిస్తూ. అక్రమార్కుల భరతం పడుతూ.వారి పాలిట సింహ స్వప్నంగా మారుతున్నారు. ప్రజలకు మెరుగైన శాంతిభద్రతలు అందించా లంటే కత్తి మీద సాము లాంటి పోలీసు వ్యవస్థలో సమర్థవంత మైన పోలీస్ అధికారి ఎంతో అవసరం. ఒత్తిళ్లను అధిగమించి నేరస్తుల ఆట కట్టించాల్సిన పరిస్థితి ఉన్న ఈ రోజుల్లో సిఐ విజయ్ కుమార్ తనదైన శైలిలో ప్రజా ఆరోగ్య భద్రత కోసం మాదక ద్రవ్యాల పై ఉక్కు పాదం మోపుతూ మాటకు ద్రవ్యాలు విక్రయిస్తున్న అలాంటి వారిపై చర్యలు తీసుకుం టూ అందరి మన్నలను పొందుతూ సమర్థవంతమైన అధికారిగా %వాజుదీ% పోలీస్ శాఖకు వన్నె తెస్తున్నారు.గూడూరు పట్టణంలోని అరుంధతి పాళెం లో ఎక్కువ శాతం మంది యువత ఉన్నారని, చెడు అలవాట్లకు ప్రలోభాలకు గురవు తున్నారని దాంతో పాటు యువత పెడదోవ పట్టి వారి






బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుం టున్నారని . విద్యార్థి దశలోని చెడు అలవాట్లుకు బానిస కాకుండా ఉండాలని హితవు పలుకుతూ, వారిని చెడు మార్గాల నుంచి బయట పడేస్తూ మనదైన శైలిలో యువతను మంచి మార్గంలోకి నడిపించి యువత ముఖ్యం గా మత్తు పదార్థాలకు బానిసలై తమ విలువైన జీవితాన్ని కోల్పోతున్నారని .యవ్వనదశలో చెడు వ్యామోహాలకులోనై మత్తుకు బానిసలు అవుతు న్నారన్నారు. మత్తు పదార్థాలు కలిగి ఉన్నవారు కానీ.వారికి సహకరించిన వారు చట్టరీత్య నేరమని వారిపై కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. ఒక వ్యక్తి మత్తు పదార్థం కలిగి ఉన్నప్పుడు తెలుసో తెలియకో ఆ వ్యక్తికి సహకరించిన వారు కూడా శిక్ష అర్హులని పేర్కొన్నారు. యువత ఎక్కువగా సెల్ ఫోన్ కు అడిక్ట్ అవ్వడం ద్వారా చెడుని ఎక్కువగా గ్రహించడం.లగ్జరీలు అలవాటు పడి తప్పుడు మార్గంలో డబ్బు సంపాదిం చడం కోసం మాదక ద్రవ్యా లు సరఫరా చేయడం జరుగు తుందన్నారు.యవ్వన దశలో చెడు అలవాటులకు బానిస కాకుండా మంచి మార్గంలో నడుచుకొని విద్యాభ్యాసాలు నేర్చుకుని మంచి భవిష్యత్తు ని ఏర్పరుచు కోవాలని హిత వు పలికారు. అంతేకాకుండా గూడూరు నియోజకవర్గ ప్రజలకు గంజాయి, మద్యం ,విక్రయించడం, వాడకం వల్ల కలిగే అనర్థాలపై గోడ పత్రికలు ఏర్పాటుచేసి విస్తృతమైన అవగాహన కల్పిస్తూ వారి ప్రవర్తనలో మార్పులు తీసుకు వస్తున్నారు.అలాగే ఎవరైనా మాదకద్రవ్యాలు కలిగి ఉన్న, సరఫరా చేసిన తమకు తెలియపరచాలని కోరారు. సమాచారం తెలియ పరచినవారి వివరాలు ఎవరికి తెలియకుండా చూస్తామని తెలిపారు. ప్రజలకు భరోసా ఇస్తూ ఆయనవిధీ నిర్వహణలో ముందుకు సాగుతున్నారు. ఆయన గూడూరు నియోజకవర్గంలో విధులు లో చేరినప్పటి నుంచి మాటక ద్రవ్యాల పై ఉక్కు పాదం మోపుతూ ఉన్నతాధికారుల ఆదేశాలతో తోటి సిబ్బంది సహకారంతో మాదకద్రవ్యాలు,ఇసుక, మద్యంపై, మెరుపు దాడులు చేస్తూ ఇప్పటివరకు గంజాయి 44 కేసులు, మద్యం కేసులు 164, ఇరుగు రాష్ట్రాల మద్యం కేసులు 10, నాటు సార కేసులు 16, ఇసుక మాఫియా కేసులు 15, గుట్కాకేసులు 14, పేకాట, కోడి పందాలు స్థావరాలపై మెరుపు దాడులు చేసి20, అక్రమంగా మత్తు పదార్థాలను తరలిస్తున్న వాహనాలను 38 సీజ్ చేసి,ఇతర కేసులు 23 నమోదు చేసి మొత్తానికి 305 కేసులు నమోదు చేసి ఉన్నతాధికారుల గుండెల్లో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు.ఉన్నతాధికారుల నుంచి ఎన్నో అవార్డులు రివార్డులు పొంది. అటు అధికారుల నుంచి, ఇటు తోటి సిబ్బంది నుంచి, ఇటు గూడూరు నియోజకవర్గ ప్రజల నుంచి మంచి అధికారిగా ప్రశంసలు పొందుతూ గొప్ప అధికారిగా విధులు నిర్వహించి సెబ్ పోలీస్ శాఖకు వన్నెతెస్తున్నారు.

## ఇస్రో శాస్త్రవేత్తల కృషి అద్భుతం: దాసి నాగరాజు



కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్) భారతదేశ కీర్తి ప్రతిష్టలు, శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానం చంద్రయాన్ -3 విజయం ద్వారా విశ్వవ్యాప్తం అయ్యాయని, అందుకు భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) శాస్త్రవేత్తలు చేసిన కృషి అద్భుతమని బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకులు, కారుణ్య వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకులు దాసి నాగరాజు, ఎన్.ఎం.సీ బిజెపి అధ్యక్షులు ఆకుల సతీష్ కొనియాడారు. ఇస్రో జాబిల్లిపై చేసిన ప్రయోగం విజయవంతం అయిన సందర్భంగా నిజాంపేట్ బస్‌స్టాప్ వద్ద గురువారం కారుణ్య వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో కార్పొరేషన్ ప్రజల తరపున ఒక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రాయల్ మోడల్ స్కూల్ విద్యార్థులు దేశ భక్తి గేయాలు ఆలపించి, పౌరులందరు భారతమాతకు వందన సమర్పించారు. ఈ సందర్భంగా దాసి నాగరాజు, ఆకుల సతీష్‌లు మాట్లాడుతూ భారత్‌లో ఇస్రో 1969 లో స్థాపించబడి అనేక సంచలన విజయాలు నమోదు చేసిందని, స్థాపించిన ఆరు సంవత్సరాల్లోనే అంతరిక్షంలో ప్రవేశపెట్టి విజయవంతం చేసిందని గుర్తు చేశారు. చంద్రయాన్ -3 ద్వారా భారత్ అంతరిక్ష వ్యామ నౌకను విజవంతంగా జాబిల్లిపై నిలిపిన నాలుగవ దేశంగా, దక్షిణ ధ్రువంపై విజయవంతంగా వ్యామ నౌకను సురక్షితంగా నిలిపిన తొలి దేశంగా ఆవిర్భవించిందని అభినందించారు. ఆంధ్రప్రదేశ్ లోని శ్రీహరికోట నుంచి జులై 14వ తేదీన అంతరిక్ష వ్యామ నౌక విక్రమ్ అంతరిక్షంలోకి వెళ్లి లక్షల కిలోమీటర్లు ప్రయాణించి ఆగష్టు 5వ తేది చంద్రుని కక్ష్యలోనికి వెళ్ళిందని, అప్పటి నుండి చంద్రుని కక్ష్యలోనే తిరుగుతూ బుధవారం 6 గంటల 4 నిముషాలకు జాబిల్లిపై సురక్షితంగా దిగడం భారతీయులందరికీ గర్వకారణమన్నారు. ఇది చారిత్రక విజయం అని, భారత ప్రధాని నరేంద్ర మోడీ దేశాన్ని సంక్షేమం, అభివృద్ధిలోనే కాకుండా సాంకేతికంగా ఎంత అభివృద్ధి చేస్తున్నారో దేశ ప్రజలు గుర్తించాలని కోరారు. భారతదేశ కీర్తి ప్రతిష్టలు ప్రపంచానికి చాటి చెప్పిన, భారత సాంకేతిక పరిజ్ఞానం విశిష్టతను విశ్వవ్యాప్తం చేసిన భారత శాస్త్ర వేత్తలకు అభినందనలు, కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రయోగం ద్వారా చంద్రుని ఉపరితలంలో అనేక పరిశోధనలకు మార్గం సుగమమైందన్నారు. ఈ కార్యక్రమానికి ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు రామచంద్ర నాయక్, ప్రధాన కార్యదర్శి బిక్షపతి యాదవ్, కిసాన్ మోర్చా అధ్యక్షులు ప్రసాద్ రాజు, ఎస్టీ మోర్చా జిల్లా నాయకులు వినోద్ నాయక్, ఓబీసీ నాయకులు కుమార్ గౌడ్, అశోక్, వినయ్, పాండు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశలోనే ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన ఉండాలి



జగిత్యాల్(ప్రశ్న న్యూస్) విద్యార్థి దశ నుంచే ట్రాఫిక్ నియమాలపై అవగాహన కలిగి ఉంటే రానున్న రోజుల్లో జగిత్యాల జిల్లాలో ఇలాంటి రోడ్డు ప్రమాదాలు సంభవించకుండా ఉంటాయని ఒక మంచి ఉద్దేశంతో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ప్రైవేట్ జూనియర్ కళాశాల విద్యార్థులకు ట్రాఫిక్ నియమాలు, గుర్తులు రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కార్యక్రమాన్ని ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్లో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మోటర్ వాహనాల చట్టం గురించి పోలీస్ చట్టాల గురించి తదితర అంశాల గురించి అవగాహన కల్పించారు. ట్రాఫిక్ నియమ నిబంధనలు విద్యార్థి దశ నుండి అలవర్చుకోవడం వల్ల రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చని రోడ్డుపై ప్రయాణం చేసేటప్పుడు తప్పకుండా హెల్మెట్, సీటు బెల్ట్ ధరించాలని కచ్చితంగా ట్రాఫిక్ నియమాలను పాటించినట్లయితే చాలావరకు రోడ్డు ప్రమాణాలు అరికట్టవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గురుకుల్ కళాశాలలో దరఖాస్తులు ఆహ్వానం




జగిత్యాల్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ బాలికల సాంఘిక సంక్షేమ గురుకుల్ పాఠశాల/కళాశాల లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో బైపీసీ విభాగంలో ఏడు ఖాళీ సీట్లు ఉన్నాయని పాఠశాల ప్రిన్సిపల్ పి సునీత ఒక ప్రకటనలో తెలిపారు. వివరాల కొరకు 7995010591 ఫోన్ నెంబర్ కు సంప్రదించాలని తెలిపారు.

## ఆగి ఉన్న అంబులెన్స్ ను ఢీ కొట్టిన ఆటో




మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్ ) ఆగి ఉన్న అంబులెన్స్ ను ఢీ కొట్టిన ఆటో ఘటన గురువారం ఉదయం చోటు చేసుకుంది కౌడిపల్లి మండలం తునికి గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ హైమద్ తెల్లవారు జామున తన ఆటోలో కిరాయి వెళ్లి తిరిగి ప్రయాణం చేస్తుండగా నర్సాపూర్ చౌరస్తా పరిధిలోకి రాగానే నిద్రలో జారుకుని పక్కనే ఉన్న రాంగ్ రూట్ లో నిలిపిన అంబులెన్స్ ను ఢీ కొట్టడంతో అంబులెన్స్ కి ఆటోలో ఎవరు లేరు కాబట్టి ఎవరికి ఎటువంటి ప్రాణనష్టం జరగలేదు అంబులెన్స్ మరియు కారు ఓనర్ సిసి ఫుటేజ్ ఆధారంగా చూసుకొని తప్పు ఆటో డ్రైవర్ కాబట్టి అంబులెన్స్ కు జరిగిన నష్టపరిహారాన్ని ఆటో డ్రైవర్ హైమద్ చెల్లించాడు.

## సంపాదకీయం

# చంద్రుడిపై భారత ముద్ర

చంద్రుడి ఉపరితలంపై భారత్ శాశ్వత ముద్ర వేసింది. చంద్రయాన్ 3విజయవంతం కావడమే కాకుండా, జాబిల్లిపై రోవర్ ల్యాండ్ అయిన తరువాత ఈ రోవర్ చక్రాలపై ఉన్న ముద్ర శాశ్వతంగా చంద్రుడి ఉపరితలంపై ఇలా ముద్రపడిపోయింది. ఇస్రో లోగో, భారత జాతీయ చిహ్నం చంద్రుని ఉపరితలంపై శాశ్వతంగా నిలిచిపోయాయి. చంద్ర గ్రహంపై గాలి లేని కారణంగా అవి ఎప్పటికీ చెక్కు చెదరవు. దీంతో జాబిల్లిపై భారత్ ముద్ర ఆచంద్రతారార్కం అలా వెలుగొందుతూనే ఉంటుంది. ఇస్రో శాస్త్రవేత్తలు అసాధ్యాన్ని సుసాధ్యం చేశారు. చంద్రయాన్ 3 స్పేస్ క్రాఫ్ట్ ల్యాండర్ విక్రమ్ చంద్రుడి నేలపైన సాఫ్ట్ ల్యాండింగ్ విజయవంతం అయింది. తద్వారా చంద్రుడి దక్షిణ ధృవంపై కాలుమోపిన తొలి దేశంగా భారత్ నిలిచింది. దాదాపు 7 వారాలుగా ఎదురు చూస్తున్న భారతీయులు విక్రమ్ సాఫ్ట్ ల్యాండింగ్ వీక్షిస్తూ సంబరపడ్డారు. చంద్రయాన్ 2 నేర్పిన పాఠాలతో భారత శాస్త్రవేత్తలు చంద్రయాన్ 3లో విక్రమ్ సాఫ్ట్ ల్యాండింగ్ అయిన క్షణంలో ఒక్కసారిగా శాస్త్రవేత్తల ముఖంలో ఆనందం వెల్లివిరిసింది. చంద్రయాన్ 3 స్పేస్ క్రాఫ్ట్ చంద్రుడి నేలపైన సాఫ్ట్ ల్యాండింగ్ విజయవంతం అయింది. 40 రోజులుగా ఎదురు చూస్తున్న కోట్లాది కళ్లు ఆ ఘట్టాన్ని చూసి ఆనందంతో సంబరపడిపోయాయి. సాఫ్ట్ ల్యాండింగ్ అయిన క్షణంలో ఒక్కసారిగా శాస్త్రవేత్తల ముఖంలో ఆనందం వెల్లివిరిసింది. ఒకరికొకరు అభినందనలు తెలుపుకున్నారు. అంతకుముందు అరగంట పాటు దేశమంతా అందరూ టీవీలు, ఫోన్ల తెరలకు అతుక్కుపోయి ఉత్కంఠగా సాఫ్ట్ ల్యాండింగ్ ప్రక్రియను తిలకించారు. ఈ ప్రయోగం విజయవంతం అవడంతో సౌత్ పోల్ ను తాకిన ప్రపంచంలోనే మొట్టమొదటి దేశంగా భారత్ అవతరించింది. చంద్రుడిపైకి చేరిన నాలుగో దేశంగా ఇండియా నిలిచింది.సుమారు చంద్రుడి ఉపరితలం నుంచి 30 కిలో మీటర్ల ఎత్తులో ల్యాండర్ ఉండగా రఫ్ బ్రేకింగ్ ఫేస్ మొదలు అయింది. ఆ ఫేస్ సజావుగానే సాగినట్లుగా ఇస్రో అధికారులు ప్రకటించారు. ఈ సమయంలో హారిజాంటల్ వెలాసిటీ 1200 మీటర్స్ పర్ సెకండ్ గా ల్యాండర్ వేగం ఉంది. ఒక్కసారి ఆటోమేటిక్ ల్యాండింగ్ సిస్టమ్ (ఏఎల్ఎస్) యాక్టివేట్ అయిన అనంతరం గ్రౌండ్ స్టేషన్ నుంచి ఎలాంటి కమాండ్స్ ఇవ్వబోరని లైవ్ స్ట్రీమింగ్ కామెంటరీలో చెప్పారు. చంద్రుడి ఉపరితలం నుంచి 28 కిలో మీటర్ల ఎత్తులో విక్రమ్ ల్యాండర్ వర్టికల్ వెలాసిటీ 31 మీటర్స్ పర్ సెకండ్, హారిజాంటల్ వెలాసిటీ 1058 మీటర్స్ పర్ సెకండ్ గా ఉంది. సాఫ్ట్ ల్యాండింగ్ ప్రక్రియ మొదలైన సరిగ్గా 8 నిమిషాల తర్వాత 21 కిలో మీటర్ల ఎత్తులో ల్యాండర్ ఉంది. అప్పుడు హారిజాంటల్ వెలాసిటీ 745 మీటర్స్ పర్ సెకండ్, వర్టికల్ వెలాసిటీ 67 మీటర్స్ పర్ సెకండ్ వెలాసిటీలో ఉంది. ఈ 8 నిమిషాల్లో 700 కిలో మీటర్లకు పైగా దూరం ల్యాండర్ ప్రయాణించింది.రఫ్ బ్రేకింగ్ ఫేస్ తర్వాత స్టాండ్ బై స్టేజ్ లేదా ఆల్టిట్యూడ్ హోల్డ్ ఫేస్ మొదలు అయింది. తర్వాత ఫైన్ బ్రేకింగ్ ఫేస్ మొదలు అయింది. ఇది మూడు నిమిషాలపాటు జరుగుతుంది. ఈ సమయంలో కూడా ఎలాంటి కమాండ్స్ గ్రౌండ్ స్టేషన్ నుంచి ఇవ్వలేదు. ఈ సమయంలో హారిజాంటల్ వెలాసిటీ 120 మీటర్స్ పర్ సెకండ్, వర్టికల్ వెలాసిటీ 28 మీటర్స్ పర్ సెకండ్ గా ఉంది. సరిగ్గా ఈ టైంలో ఉపరితం నుంచి ఎత్తు 1.2 కిలో మీటర్లుగా ఉంది. ఆ తర్వాత ల్యాండర్ ఉపరితలానికి లంబకోణం చేస్తూ తిరిగింది. మెల్లగా సెన్సార్ల సాయంతో హారిజాంటల్ వెలాసిటీ, వర్టికల్ వెలాసిటీని మరింత తగ్గించుకొని చంద్రుడి ఉపరితలం వైపు కదులుతూ ఉంది. చంద్రుడిపై దిగే ముందు హారిజాంటల్ వెలాసిటీ 0.4 మీటర్స్ పర్ సెకండ్, వర్టికల్ వెలాసిటీ 2 మీటర్స్ పర్ సెకండ్ గా ఉండి చివరికి ఉపరితలంపై క్షేమంగా దిగింది.దేశమంతా అరగంట పాటు టీవీలు, ఫోన్లకు అతుక్కుపోయి ఉత్కంఠగా సాఫ్ట్ ల్యాండింగ్ ప్రక్రియను వీక్షించారు. చంద్రయాన్ విజయవంతం కావడంతో ప్రపంచ దేశాల అధినేతలు భారత్ కు అభినందనలు తెలుపుతున్నారు.భారతదేశం దక్షిణ ధృవంపై అడుగుపెట్టిన క్షణాలను దాదాపు 9.1 మిలియన్ల మంది వీక్షించారు. ఇస్రో యూట్యూబ్ ఛానల్ లో 80,59,688 మందికి పైగా జాబిల్లిపై విక్రమ్ ల్యాండింగ్ ను లైవ్ చూశారు. మరోవైపు చంద్రయాన్-3 ల్యాండర్ చంద్రుని ఉపరితలాన్ని తాకినప్పుడు ఫేస్ బుక్ లో 3.55 మిలియన్ల మంది ఇస్రో శాస్త్రవేత్తలు సాధించిన ఈ ఘనతను వీక్షించారు.

# శ్రావణమాసానికి పరిపూర్ణత, పరిపక్వతని తెచ్చేదే వరలక్ష్మీ వ్రతం

**( వరలక్ష్మీ వ్రతం సందర్భంగా ప్రత్యేకం)**



సౌరమానం ప్రకారం హిందూ సంవత్సరంలోని ఐదో నెల శ్రావణం. ఆధ్యాత్మిక పరంగా ఎంతో విశిష్టమైన శ్రావణమాసంలో ప్రతిరోజు పండగే. అయితే, శ్రావణ మాసానికి పరిపూర్ణత, పరిపక్వతను తీసుకొచ్చేది వరలక్ష్మీ వ్రతం. పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం నాడు వరలక్ష్మి వ్రతాన్ని ఆచరించడం ఆనవాయితీ. శ్రీమహావిష్ణువు దేవేరి అయిన శ్రీమహాలక్ష్మీ అష్ట విధ రూపాలతో సర్వ మానవాళి కోరికలు తీరుస్తు ఎల్లవేళలా రక్షిస్తుంది. కానీ ఈ అష్ట లక్ష్ముల్లో వరలక్ష్మీకి ఓ ప్రత్యేకత ఉంది. మిగతా లక్ష్మీల కంటే వరలక్ష్మీని పూజించడం చాలా శ్రేష్ఠం. శ్రీహరి జన్మ నక్షత్రమైన శ్రవణం పేరిట వచ్చే మాసంలో ఈ వ్రతాన్ని చేస్తే విశేష ఫలితాలు దక్కుతాయి. సర్వమంగళ సంప్రాప్తి, సకలాభీష్టం, నిత్య సుమంగళిగా వర్ధిల్లాలని మహిళలు చేసే వ్రతాలలో ఇది ప్రధానమైంది. ముఖ్యంగా దక్షిణాదిలో వరలక్ష్మీ వ్రతాన్ని వివిధ సంప్రదాయాల్లో ఆచరిస్తారు. పద్ధతులు వేరైనను శ్రీలక్ష్మీని కొలిచే తీరు మాత్రం ఒక్కటే. కైలాసంలో ఏకంతంగా ఉన్న సమయంలో పరమేశ్వరుని, పార్వతి దేవి ప్రార్థిస్తు ఏ వ్రతాన్ని ఆచరిస్తే లోకంలోని స్త్రీలు అష్టైశ్వర్యాలు, పుత్రపౌత్రాదులతో ఆనందంగా ఉంటారో చెప్పమని కోరిందని. అప్పుడు పరమేశ్వరుడు వరలక్ష్మీ వ్రతం ఇతివృత్తాన్ని గురించి పార్వతికి చెప్పినట్లు స్కాంద పురాణంలో వివరించారు. ఈ సందర్భంగా తన భక్తురాలైన చారుమతి కథను శివుడు వివరిస్తు భర్త,అత్తమామల పట్ల గౌరవాన్ని ప్రదర్శిస్తు సర్వోపచారాలతో వారిని చారుమతి సేవిస్తు ఉత్తమ ఇల్లాలుగా తన కర్తవ్యాన్ని నిర్వర్తిస్తు శ్రీమహాలక్ష్మీని భక్తి శ్రద్ధలతో పూజించేది. ఆమె పతివ్రత్యా ధర్మానికి వరలక్ష్మీ మెచ్చి అనుగ్రహించింది. ఒక రోజు స్వప్నంలో సాక్షాత్కరించి శ్రావణ శుక్ల పౌర్ణమికి ముందు శుక్రవారం తనను ఆరాధిస్తే కోరిన వరాలన్నీ ఇస్తానని ఆమెకు అభయమిస్తుంది. స్వప్నంలో మహాలక్ష్మీ చెప్పిన విధంగా వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరించిన చారుమతి అష్టైశ్వర్యాలను అందుకుందని ఈశ్వరుడు విశదపరచగా పార్వతీదేవి కూడా ఈ వ్రతాన్ని ఆచరించి, వరలక్ష్మి కృపకు పాత్రురాలైందని మన ఇతిహాసాల వల్ల తెలుస్తుంది.సర్వసాక్షియైన ఈ భగవద్దర్శన శక్తిని లక్ష్మిగా ఉపాసించడం లక్ష్మీ ఆరాధనలోని ప్రత్యేకత. ఆనంధాన్నీ, ఐశ్వర్యాన్నీ, జ్ఞానాన్నీ, లక్ష్యంగా జీవించే భక్తులందరికీ లక్ష్యమైన జ్ఞాన, ఆనంద, ఐశ్వర్యాల సాకార రూపమే 'శ్రీలక్ష్మి'. ఈ దివ్యభావాన్ని సగుణంగా, లీలారూపంగా పురాణాలు వ్యక్తీకరించాయి. జ్యోతిషపరంగా దర్శిస్తే భృగు ప్రజాపతికి ప్రధానమైన రోజు శుక్రవారం. అందుకే దీనిని 'భృగు'వారమనీ వ్యవహరిస్తారు. వరలక్ష్మీ వ్రతం రోజున అంటే పున్నమికి ముందు వచ్చే శుక్రవారం తెల్లవారుజామునే నిద్రలేచి, అభ్యంగన స్నానాన్ని ఆచరించాలి. ఇంటి ఈశాన్య భాగంలో ఆవుపేడతో అలికి ముగ్గులు పెట్టి, మండపాన్ని ఏర్పాటు చేయాలి. మండపంలో కొత్తబియ్యం పోసి అందంగా తీర్చిదిద్ది, కలశాన్ని ఉంచి, మర్రి, మామిడి, మేడి, జువ్వి, రావి చిగుళ్లను అందులో వేయాలి. కలశంపై నారికేళాన్ని పెట్టి ఎరుపు రంగు రవిక గుడ్డను దానికి అలంకరించాలి. ఆ కలశం ముందు భాగంలో లక్ష్మీదేవి విగ్రహాన్ని ఉంచి వరలక్ష్మీ దేవిని ఆవాహనం చేసి వరలక్ష్మీ దేవిని కీర్తిస్తు ధ్యాన ఆవాహన షోడశోపచారాలు, అష్టోత్తర శత నామాలతో అర్చన చేయాలి. అమ్మ వారిని అష్టోత్తర శత నామాలలో ఒక్కొక్క నామానికి ఓ విశిష్టత ఉంది. వేదాల్లో వీటికి సంబంధించి 108 కథలున్నాయి. బ్రహ్మ వైవర్త, విష్ణు, స్కంద, పద్మ, ఖాండ పురాణాల్లో లక్ష్మీదేవి వైభోగం, పూజాప్రాశస్త్యం గురించి చెప్పబడింది. నవకాయ పిండి వంటలు, ఫలాలను నైవేద్యంగా సమర్పించి, తొమ్మిది ధారాలతో తయారు చేసిన తోరాన్ని అర్చించి, దాన్ని కుడిచేతికి కట్టుకోవాలి. భక్తితో ప్రధక్షిణ పూర్వక నమస్కారాలు పూర్తిచేసి ఇంటికి వచ్చిన ముత్తైదువులకు వాయినాలు ఇచ్చి ఆశీర్వాదం తీసుకోవాలి.



అనూష సంతోజు, భడంగ్ పేట్

# కొలిచిన వారికి కొంగు బంగారమై వరాలనిచ్చే మహాలక్ష్మే ఈ వరలక్ష్మి

**-సాక్షాత్తు లక్ష్మి స్వరూపులైన అక్కాచెల్లెళ్లకు నేటి వరలక్ష్మి వ్రత శుభాకాంక్షలు**

శ్రావణమాసం శుక్లపక్షంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారాన్ని వరలక్ష్మీ వ్రతంగా జరుపుకోవడం ఒక హిందూ ఆచారం. వరలక్ష్మీ దేవత విష్ణు మూర్తి భార్య. హిందూ మతం ప్రకారం ఈ పండగ విశిష్టమైనది. వరాలు యిచ్చే దేవతగా వరలక్ష్మీ దేవిని కొలుస్తారు. ఈ పూజలు తెలంగాణ,ఆంధ్ర ప్రదేశ్ , కర్ణాటక రాష్ట్రాల్లో అధికంగా స్త్రీలు కొలుస్తారు. ఈ పండగను ముఖ్యంగా వివాహమైన మహిళలు నిర్వహిస్తారు. ఈ రోజున దేవతను పూజిస్తే అష్టలక్ష్మీ పూజలకు సమానం అనే నమ్మకంతో కుటుంబ సభ్యులు కూడా పాలుపంచుకుంటారు. ముఖ్యంగా మంచి భర్త, కుమారులు కలగాలని కూడా అమ్మాయిలు పూజిస్తారు. ఈ దేవతను పూజిస్తే అష్టైశ్వర్యాలు అయిన సంపద, భూమి, శిక్షణ, ప్రేమ, కీర్తి, శాంతి, సంతోషం మరియు శక్తి వంటివి లభిస్తాయని ప్రగాఢ విశ్వాసం. ఈ రోజున భారత దేశంలో ఐచ్ఛిక సెలవు దినాన్ని ప్రకటిస్తారు. ప్రార్థన నమస్తేస్తు మహామాయే శ్రీ పీఠే సుర పూజితేశంఖచక్ర గదా హస్తే మహాలక్ష్మి నమోస్తుతేతాత్పర్యంమహామాయారూపిణి, శ్రీపీఠవాసిని, దేవతలు నిరంతరం సేవించే లోకమాత, శంఖ, చక్ర, గదల్ని ధరించిన మహాలక్ష్మి దేవి అష్టైశ్వర ప్రదాయిని. అష్ట సంపదల్ని అందించే జగన్మంగళ దాయిని. అష్టైశ్వరాల్నీ కలగజేసే అష్టలక్ష్మి రూపాన్నే వరలక్ష్మి దేవిగా మనం ఆరాధిస్తాం. భక్తితో పూజించినవారికీ, కొలిచినవారికీ కొంగుబంగారమై వరాలనిచ్చే మహాలక్ష్మే వరలక్ష్మి. పురాణ గాధ స్కాంద పురాణం లో పరమేశ్వరుడు వరలక్ష్మి వ్రతం గురించి పార్వతీదేవికి వివరించిన వైనం ఉంది. లోకంలో స్త్రీలు సకల ఐశ్వర్యాలనూ, పుత్రపౌత్రాదులనూ పొందేందుకు వీలుగా ఏదైనా ఓ వ్రతాన్ని సూచించమని పార్వతీదేవి ఆది దేవుణ్ని కోరుతుంది. అప్పుడు శంకరుడు, గిరిజకు వరలక్ష్మి వ్రత మహాత్మ్యాన్ని వివరించాడని చెబుతారు. అదే సందర్భంలో శివుడు ఆమెకు చారుమతీదేవి వృత్తాంతాన్ని తెలియజేశాడంటారు. భర్త పట్ల ఆదరాన్నీ, అత్తమామల పట్ల గౌరవాన్నీ ప్రకటిస్తూ చారుమతి ఉత్తమ ఇల్లాలుగా తన బాధ్యతల్ని నిర్వహిస్తూ ఉండేది. మహాలక్షీదేవి పట్ల ఎంతో భక్తిశ్రద్ధలు కలిగిన చారుమతి, అమ్మవార్ని త్రికరణ శుద్ధిగా పూజిస్తుండేది. ఆ మహా పతివ్రత పట్ల వరలక్ష్మీదేవికి అనుగ్రహం కలిగి, స్వప్నంలో ఆమెకు సాక్షాత్కరిస్తుంది. శ్రావణ శుక్ల పూర్ణిమకు ముందు వచ్చే శుక్రవారాన తనను ఆరాధిస్తే కోరిన వరాలన్నీ ఇస్తానని ఆమెకు దేవదేవి అభయమిస్తుంది. అమ్మ ఆదేశానుసారం వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరించి చారుమతి సమస్త సిరి సంపదల్ని అందుకుందని ఈశ్వరుడు, గౌరికి విశదపరచాడని పురాణ కథనం. దాంతో పార్వతీ దేవి కూడా ఈ వ్రతాన్ని ఆచరించి, వరలక్ష్మి కృపకు పాత్రురాలైందని చెబుతారు.ఎందుకు ఈ వ్రతం అష్టలక్ష్ముల్లో వరలక్ష్మీదేవికి ఓ ప్రత్యేకత ఉందంటారు. మిగిలిన లక్ష్మి పూజలకంటే వరలక్ష్మి పూజ శ్రేష్ఠమని శాస్త్ర వచనం. శ్రీహరికి ఇష్టమైన, పైగా విష్ణువు జన్మనక్షత్రమైన శ్రవణం పేరిట వచ్చే శ్రావణ మాసంలో ఈ వ్రతాన్ని చేస్తే విశేష ఫలితాలు లభిస్తాయంటారు. సర్వమంగళ సంప్రాప్తి కోసం, సకలాభీష్టాలకోసం, నిత్య సుమంగళిగా తాము వర్ధిల్లాలని పుణ్యస్త్రీలు ఈ వ్రతం చేస్తారు. దక్షిణ భారతదేశంలో ఈ వరలక్ష్మీ వ్రతాన్ని వివిధ సంప్రదాయాల్లో ఆచరిస్తారు. ఎవరు ఏ పద్ధతులు పాటించినా శ్రీ లక్ష్మిని కొలిచే తీరు మాత్రం అందరిదీ ఒక్కటే! సకల శుభంకరమైన, సన్మంగళదాయకమైన వరలక్ష్మీదేవి పూజ జగదానందకరమైనదని భక్తులందరి ప్రగాఢ విశ్వాసం. వరలక్ష్మి వ్రతం పూజ సామగ్రి పసుపు, కుంకుమ, తమల పాకులు, వక్కలు,అరటి పండ్లు, ఊదు బత్తీలు/దూపం కలికెలు, హారతి కర్పూరము, పసుపు అక్షతలు, పూలు, కొబ్బరి కాయ/కలశం మీదికి, కొబ్బరికాయ అర్చనకు, దీపారాధన కుంది - పెద్దది, దీపారాధన కుంది - చిన్నది, గంధం, గంట, హారతి పళ్లెము, వత్తులు, దీపారాదన నూనె ఆవునెయ్యి, అమ్మవారికి కలశము, అర్చన కలశము, పంచామృతాలు, అమ్మవారికి పీఠము/పీట, ఒక పళ్లెము - దీపారాధన హారతి పళ్లెము ఉంచుటకు, బియ్యము తో ఉన్న చిన్న పళ్లెము పసుపు గణపతికి, ఒక రవికె గుడ్డ, అమ్మవారి అలంకరణ సామగ్రి, వడపప్పు, పానకము, పతిని పావలా కసుగా చేసి కుంకుమ తో అధినవి రెండు వస్త్రాలు, పత్రితో రుద్రాక్షమాల గా చేసి పసుపు/కుంకుమ లతో అలదిన యజ్ఞ ఉపవీతము, అర్చన కలశము ప్రక్కన గిన్నె, ఆచమనమునకు గ్లాసు ప్రక్కన పల్లేము, కొద్దిగ ఏలకులు/లవంగాల పొడి, చెంచాలు, కూర్చొను వారికి తగినన్ని పీటలు, నూతన వస్త్రాలు అమ్మవారికి ధరింప దలచితే ప్రత్తి వస్త్రాలు అక్కరలేదు, మామిడి ఆకులు మందిర అలంకరణకు, చిల్లర రూపాయిలు, పన్నీరు లేక గంధము కలిపిన నీరు, నవ సూత్రములు ఎంత మంది పూజకు ఉంటే అంతమందికి తెల్లని దారములు తీసుకొని తొమ్మిది ముడులు వేసి కుంకుమలో అలధినవి. పాటకు జ్యోతులు తొమ్మిది బియ్యపు పిండి బెల్లముతో కలిపి చేసినవి, నానబోసిన శనగలు,వ్రత విధి విధానం తొలుత పసుపు తో గణపతి ని చేసి పూజించి, కలశం లోనికి వరలక్ష్మి దేవిని ఆవాహన చేసి షోడశోపచార పూజ తరువాత అథాంగ పూజచేయవలెను. దాని తరువాత అష్టోత్తరశతనామ పూజతో నామాలను చదివి, దూప, దీప, నైవేద్యాలను తాబూలాలని సమర్పించి కర్పూర నీరాజనం, మంత్రపుష్పం సమర్పించి మంగళహారతి ఇచ్చి తోరగ్రంథి పూజ చేసి తోరబంధన మంత్రం పఠిస్తూ ఆ నవసూత్రాన్ని కుడిచేతికి కట్టుకొనవలెను. నవకాయ పిండివంటలూ, పండ్లూ మొదలైన వాటిని అమ్మవారికి సమర్పించి. చివరగా వాయనదాన మంత్రం పఠిస్తూ ఒక ముత్తైదువకు తాంబూలం సమర్పిస్తూ ఆమెని మహాలక్ష్మి గా భావించి వాయనమీయవలెను.తోరగ్రంథి పూజ తొమ్మిది దారపుపోగులతో తొమ్మిది ముడులు వేసి మధ్య మధ్య పంచపుష్పాలను కట్టి దానికి తోరగ్రంథి పూజ చేయవలెను.ఓం కమలాయై నమ ప్రథమ గ్రంథిం పూజయామి.ఓం రమాయై నమ ద్వితియ గ్రంథిం పూజయామి.ఓం లోకమాత్రే నమ తృతీయ గ్రంథిం పూజయామి.వరలక్ష్మి వ్రత కథ ఒకనాడు పరమేశ్వరుడు కైలాస గిరియందు సకల మునిగణ సంసేవితుడైయున్న సమయంబున పార్వతీ దేవి వినయంబుగా, "ప్రాణేశ్వరా! స్త్రీలు సకలైశ్వర్యములు కలిగియుండుటకు ఆచరించదగిన వ్రతమేదియో సెలవీయు"డని కోరెను. అంతట పరమేశ్వవరుడు, "దేవీ! వరలక్ష్మి వ్రతమనునది స్త్రీలకు సౌభాగ్యమొసగును. దానిని శ్రావణమాసమందు పౌర్ణమికు ముందు వచ్చు శుక్లపక్ష శుక్రవారము నాడు చేయవలెను" అనెను. అది విని యామె, "స్వామీ! ఆవ్రతం ఎలా ఆచరించవలెనో సెలవీ"య వేడెను. మరియు, "ఆ వ్రతాన్ని మునుపు ఎవరాచరించి తరించారో తెలుపగోరెద" ననెను. అంతట పరమేశ్వరుడు "ఓ పడతీ! ఆ వ్రతకథను చెప్పెదను వినుము" అని కథ చెప్పెను.పూర్వము మగధ రాజ్యమున కుండిన నగరమను నొక పురము గలదు. అది బహుసుందరమయిన పట్టణము. అందు చారుమతి యను ఒక సాధ్వి కలదు. ఆమె సద్గుణములకు మెచ్చి ఆదిలక్ష్మి ఆమె స్వప్నమున ప్రత్యక్షమై ఆమెతో, "చారుమతీ! నీసద్గుణములకు నేను మెచ్చితిని నీకు కావలయు వరములనొసగు తలంపు నాకు కలిగెను. కావున నీవు శ్రావణ పౌర్ణమి ముందు వచ్చు శుక్రవారమునాడు వరలక్ష్మి వ్రతము చేయుము. అప్పుడు నీవు కోరిన కోరికలను దీర్చెద" నని చెప్పి మాయమయ్యెను. వెంటనే ఆమె మేల్గాంచి, తన స్వప్న వృత్తాంతము తన భర్తకు నివేదింప నతడునూ మిగుల సంతోషించి ఆమెనా వ్రతమును చేయుటకు ప్రోత్సహించెను. ఆస్వప్న వృత్తాంతము తెలిసిన ఆ పట్టణ స్త్రీలు శ్రావణమాసం కొరకు ఎదురుచూచుచుండిరి. అంతలో శ్రావణమాసము వచ్చెను. అంతట చారుమతి వారందరితో కలసి నిర్ణీత దినమున స్నానాదులు ఆచరించి, ఒక చోట ఆవు పేడతో అలికి, బియ్యముతో మంటపమేర్పరచి మర్రిచిగుళ్ళు మొదలగు పంచ పల్లవులతో కలశంబేర్పరచి, అందు వరలక్ష్మిని ఆవాహనం చేసి, సాయంత్రమైనంత నధిక భక్తితోలక్ష్మీం క్షీరసముద్రరాజతనయాంశ్రీ రంగధామేశ్వరీం।దాసీభూత సమస్తదేవ వనితాంలోకైక దీపాంకురాం।శ్రీమన్మంద కటాక్ష లబ్ధ విభవఃబ్రహ్మేంద్ర గంగాధరాం।త్వాం త్రిలోక్య కుటుంబినీం సరసిజాంవందేముకుందప్రియాం॥అని స్తుతించి, తొమ్మిది రంగులు గల తోరణము కుడిచేతికి గట్టుకొని, యధాశక్తిని లక్ష్మీదేవికి ఫలభక్ష్య పానీయ పాయసాదులు నైవేద్యముగా సమర్పించి, ప్రదక్షణ మొనర్చెను. అట్లు వారు ప్రదక్షణము చేయుచుండగా ఘల్లు ఘల్లు మని ధ్వని వినిపించుటచే వారు క్రిందకి చూడగా వాళ్ళ కాళ్ళకు గజ్జెలు, అందెలు మున్నగు ఆభరణములు కనిపించెను. కానీ భక్తి తప్పక వారు రెండొవసారి ప్రదక్షణము చేయగా వారి హస్తములు నవరత్నఖచిత కంకణ సుందరము లయ్యెను. మూడవ ప్రదక్షణము చేసిన వెంటనే వారి యిండ్లు సకల సంపత్సమృద్ధము లయ్యెను. పిమ్మట చారుమతీ వ్రతము చేయించిన బ్రాహ్మణులకు యధావిధిగా యధాశక్తిని దక్షిణ తాంబూలాదుల నొసంగి సంతుష్టిని చేసి పంపి, వ్రత ప్రసాదములను బంధుమిత్రాదులకు పెట్టి, తానునూ భుజించి, సుఖముగా నుండెను. ఆమె లోకోపకారముగా నిట్టి వ్రతమును జేయించినందులకు ఊరిలోనివారందరూ ఆమెను వేనోళ్ళ బొగడిరి. నాటి నుండి స్త్రీలందరూ ఆ వ్రతమును ప్రతి సంవత్సరమూ చేయుచుండిరి. ఆ వ్రతమును అన్ని వర్ణముల వారునూ జేయవచ్చును. ఆ వ్రతాచరణము వలన వరలక్ష్మి ప్రసాదము కలిగి సకల కార్యములందునూ విజయము చేకూరును.





# ఆర్డీఓ కిరణ్ కుమార్ గూడూరు డివిజన్ ప్రజలకు వరం

- కోట ఎంపీటీసీ, ముతవల్లీల కమిటీ అధ్యక్షులు మొబీన్ బాష



నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్) గూడూరు డివిజన్ ప్రజలకు ఆర్డీఓ కిరణ్ కుమార్ ఒక వరమని కోట ఎంపీటీసీ, నియోజకవర్గ ముతవల్లీల కమిటీ అధ్యక్షులు షేక్. మొబీన్ బాష అన్నారు. గురువారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆయన ముతవల్లీల కమిటీ సభ్యులతో కలిసి ఆర్డీఓ దృష్టికి పలు సమస్యలు తీసుకెళ్లారు. దీనికి ఆర్డీఓ సానుకూలంగా స్పందించారు. అనంతరం మొబీన్ బాష స్థానిక విలేకరులతో మాట్లాడారు. గూడూరు రెండవ పట్టణంలోని ఇందిరమ్మ కాలనీ, టిడ్కో గృహాలలో సుమారు ఐదువందల కుటుంబాలకు నివశిస్తున్నారని, ఎవరైనా చనిపోతే స్మశాన వాటికకు రెండు కిలోమీటర్లు మోసుకెళ్లాల్సిన దుస్థితి నెలకొందని ఆర్డీఓ దృష్టికి తీసుకెళ్లామన్నారు. అలాగే ఇంద్రా నగర్ లో కొన్నేళ్లుగా అనుభవంలో ఉన్న షాదీమంజిల్ స్థలంలో బోరు వేయాలని కోరామన్నారు. ఆర్డీఓ వెంటనే స్పందించి బోరు వేయించేందుకు, స్మశాన వాటికకు స్థలం కేటాయించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారన్నారు. కోట, వాకాడు మండల కేంద్రాల్లోనూ లక్షల రూపాయలు ఖర్చు చేసి హిందూ, ముస్లిం, క్రైస్తవులకు స్మశాన వాటికలను నిర్మిస్తున్నారన్నారు. ఎటువంటి క్లిష్ట సమస్యలనైనా ఆర్డీఓ దృష్టికి తీసుకెళితే క్షణాల్లో పరిష్కరిస్తున్నారని తెలిపారు. ఇటువంటి ఆర్డీఓ గూడూరు డివిజన్ కు ఉండడం ఈ ప్రాంత ప్రజలు చేసుకున్న అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. ఆయన వెంట ముతవల్లీల కమిటీ సభ్యులు జీలానీబాష, సుబహాని, నజీర్, సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంను కలిసిన జెడ్పీ చైర్మన్ పుట్ట మధు



మంథని ( ప్రశ్న న్యూస్ ) గురువార%శీ%రోజు ప్రగతిభవన్ లో పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధకర్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ని కలిసి పుట్ట మధు కి మంథని ఎమ్మెల్యే అభ్యర్థి గా ప్రకంటించినందుకు సీఎం నీ కలసి దన్యవాదాలు తెలిపిన పెద్దపల్లి జిల్లా బి ఆర్ఎస్ నియర్ నాయకులు ఇనుగంటి రామారావు , పిట్ల గోపాల్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## తండాల్లో కాంగ్రెస్ జెండాలు

**ప్రతిచోట బీఆర్ఎస్ పై తిరుగుబాటు చేస్తాం**

**గిరిజనులకు 12 శాతం రిజర్వేషన్లు ఇస్తామని మోసం**

**జిల్లా కాంగ్రెస్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు అశోక్ నాయక్**



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ )మెదక్ ప్రతి తండాలో కాంగ్రెస్ జెండా ఎగరవేసి, క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీని బలపరచడమే లక్ష్యంగా పనిచేస్తామని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆదివాసి విభాగం అధ్యక్షుడు మూడవ అశోక్ నాయక్ ప్రకటించారు. గురువారం నాడు మెదక్ పట్టణంలో ఆయన పిసిసి సభ్యులు చౌదరి సుప్రభాతం మేడం బాలకృష్ణతో కలిసి నూతనంగా ఎన్నికైన మండల కాంగ్రెస్ ఎస్టీ సెల్ అధ్యక్షులు రవిచంద్ నాయక్ (చిన్నశంకరం పేట), సర్వన్ నాయక్ (హవేలీ ఘనపూర్), రమేష్ నాయక్ (మెదక్), చందర్ నాయక్ (రామాయంపేట), నెహ్రూ నాయక్(రామాయంపేట పట్టణం) శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా అశోక్ నాయక్ మాట్లాడుతూ మెదక్ అసెంబ్లీ నియోజకవర్గంలోని ప్రతి తండాలో కాంగ్రెస్ జెండాలు ఎగురవేసేందుకు మండల కాంగ్రెస్ పార్టీ ఎస్ టీ సెల్ అధ్యక్షులు పనిచేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ టిఆర్ఎస్ మోసాలను కూడా ఎండగడతామని ఆయన వెల్లడించారు. గిరిజనులకు 12 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పి కేసీఆర్ మోసం చేశారని ఆయన ఆరోపించారు. ప్రతి తండాలో అధికార పార్టీపై తిరుగుబాటు బావుట ఎగురవేస్తామని ఆయన ప్రకటించారు.ఈకార్యక్రమంలో..పాల్గొన్నారు.రామయంపేట్ బ్లాక్ అధ్యక్షులు రమేష్ రెడ్డి,చిన్న శంకరంపేట్ వైస్ ఎంపీపీ సత్యనారాయణ గౌడ్ ఎంపీటీసీలు ప్రసాద్ గౌడ్ గొండ స్వామి సోషల్ మీడియా నాయకులు నవీన్ రామాయంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు డాకి స్వామి రామయంపేట్ పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అల్లాడి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## పట్నం మహేందర్ రెడ్డి కి శుభాకాంక్షలు



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ విస్తరణలో భాగంగా ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి కి సీఎం కేసీఆర్ గనులు సమాచార శాఖ మంత్రిగా మంత్రివర్గంలో చోటు కల్పించినందుకు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రవీందర్ యాదవ్ సీఎం కేసిఆర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా రాజ్ భవన్ లో ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొని పట్నం మహేందర్ రెడ్డికి పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

# ఏడుపాయల దుర్గమ్మ సాక్షిగా కేసీఆర్ అబద్ధాలు

- వన దేవతకు నిధుల కేటాయింపులో వివక్ష
- మెదక్ అంటే సిద్దిపేట దొరల జాగీరు కాదు
- మెదక్ రింగ్ రోడ్డు వేశారా..? హరీష్ ప్రసంగం మోసగాడి పశ్చాతాపం
- ఇక్కడి రోడ్లు తెలియంది నీకే కేసీఆర్
- మెదక్ ఎమ్మెల్యేది ఇంకా బానిస మనస్తత్వమే
- బీఆర్ ఎస్ తీరు పై భగ్గుమన్న పీసీసీ నేతలు మ్యాడం బాలకృష్ణ సుప్రభాత రావు



మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్ )మెదక్ ఏడుపాయల దుర్గామాత సాక్షిగా ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పచ్చి అబద్ధాలు చెప్పారని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నేతలు చౌదరి సుప్రభాతారావు, మ్యాడం బాలకృష్ణ భగ్గుమన్నారు. గురువారం నాడు ముఖ్యమంత్రి ప్రసంగం తీరుపై స్పందించిన పీసీసీ ప్రతినిధులు బీఆర్ఎస్ మోసాలను ఎండగడతామని ప్రకటించారు. ఏడుపాయల దుర్గామాతకు 100 కోట్ల నిధులు విడుదల చేస్తామని పదేళ్ల క్రితం చెప్పి ఇప్పటివరకు అమలు చేయనందుకు సిగ్గుతో క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఎన్నికల నగారా మోగించేందుకు కొత్త కలెక్టరేట్లో పచ్చి అబద్ధాలతో మోసపూరితమైన హామీలు ప్రకటించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు, మంత్రి హరీష్ రావుకు మెదక్ అసెంబ్లీ నియోజకవర్గంలో రోడ్లు ఎక్కడ ఉన్నాయో తెలియదనే విషయం ఒప్పుకోవాలని డిమాండ్ చేశారు. మెదక్ పట్టణానికి రింగ్ రోడ్డు మంజూరైనట్టుగా హరీష్ రావు సభాముఖంగా ప్రకటించడం సిగ్గుచేటు అన్నారు. రోడ్లు ఎక్కడున్నాయో కేసీఆర్ అల్లుడికే తెలియదనే విషయం దయచేసి ప్రతిపక్షాలపై సెటైర్లు వేయడం ముఖ్యమంత్రి దిగజారుడుతనానికి నిదర్శనం అని అభివర్ణించారు. ముఖ్యమంత్రి హోదాలో తన స్థాయిని మరిచి కేసీఆర్ ప్రసంగించారని మండిపడ్డారు. మెదక్లో అభివృద్ధి కుంటుపడిందన్న విషయాన్ని స్వయంగా ముఖ్యమంత్రి సభా వేదికగా ప్రకటించడం సిగ్గుచేటు అన్నారు. ఇది విన్న స్థానిక ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి చప్పట్లు కొడుతూ స్వాగతించడం బానిస మనస్తత్వానికి నిదర్శనమని ఉదహరించారు. మంత్రి హరీష్ రావు ప్రసంగం మోసగాడి నోట పశ్చాత్తాపంలా సాగిందని పేర్కొన్నారు. అబద్ధాలు ఎలా చెప్పాలో తెలియక హరీష్ రావు తికమక పడ్డారని విమర్శించారు. ప్రతిపక్షాలను విమర్శించి ముందు తమ బతుకు, జ్ఞానం ఏంటో కూడా హరీష్ రావు తెలుసుకొని ప్రవర్తించాలని హితువు పలికారు. ఈ సమావేశంలో రామాయంపేట బ్లాక్ అధ్యక్షుడు రమేష్ రెడ్డి, రామాయంపేట పట్టణ మాజీ అధ్యక్షులు డాకి స్వామి ప్రధాన కార్యదర్శి అల్లాడి వెంకటేష్ కాంగ్రెస్ యువ నాయకుల జాకీర్, మహేష్, నెహ్రూ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముట్టడి

- ఇచ్చిన హామీలను నెరవేర్చాలని గర్జించిన బిజెపి శ్రేణులు.
- అక్రమంగా అరెస్టు చేసిన పోలీసులు.
- వెంటనే విడుదల చేయాలని పోలీస్ స్టేషన్ వద్ద ధర్నా చేసిన బీజేపీ కార్యకర్తలు.
- అరెస్టులకు భయపడేది లేదు.
- చేతగాని ఎమ్మెల్యే శేరిలింగంపల్లి కి అవసరం లేదు.
- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్.



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) తెలంగాణ ప్రభుత్వం ఏర్పడి దాదాపు పది సంవత్సరాలు గడుస్తున్న ఇచ్చిన హామీలు, చెప్పిన మాయ మాటలకు నిరసనగా రాష్ట్ర బిజెపి పార్టీ పిలుపు మేరకు గురువారం మియాపూర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ను రాష్ట్ర నాయకులు రవికుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ముట్టడించారు. శేరిలింగంపల్లి ప్రజల పడుతున్నటువంటి బాధలను రోజు పాదయాత్రలో స్వయంగా తెలుసుకుని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి అమాయక ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్న ఎమ్మెల్యే మనకు అవసరమా అని నిలదీశారు. తక్షణమే ఇచ్చిన హామీలను డబల్ బెడ్ రూమ్ ఇల్లు, నిరుద్యోగ భృతి, కొత్త రేషన్ కార్డ్స్, కొత్త పెన్షన్స్, ప్రభుత్వ భూములను రక్షించాలని ఇచ్చిన వాగ్దానాన్ని నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ లేనిపక్షంలో ఈ చేతగాని ఎమ్మెల్యే నియంతృత్వ పాలన అంతమొందించే వరకు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమించి రాబోయే రోజుల్లో ఎమ్మెల్యే, మినిస్టర్ల ను బయట తిరుగకుండా ఎక్కడకక్కడ అడ్డుకుంటామని తెలుపుతూ వెంటనే ఇచ్చిన హామీలన్నిటిని పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గంగాధర్ రెడ్డి, వినోద రావు, నవతారెడ్డి, రాధాకృష్ణ యాదవ్ ఎల్లేష్, ఆంజనేయులు సాగర్, మాణిక్ రావు, గణేష్, లక్ష్మణ్, శ్రీశైలం, పద్మ, నర్సింగ్ రావు, భాస్కర్ రెడ్డి, మలాకర్ రెడ్డి రామరాజు మొదలగువారు పాల్గొన్నారు.

## మంథని వాసికి ఘనంగా సన్మానం

**రంగి నగేష్ కు గండి పెండిరంతో సత్కారం**




మంథని( ప్రశ్న న్యూస్ ) తెలంగాణ ట్యాక్స్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ అధ్యక్షునిగా 4 సంవత్సరముల పదవీకాలం ముగిసిన సందర్భంగా మంథని వాస్తవ్యుడు అయిన రంగి నగేష్ ను రాష్ట్ర వ్యాప్తసభ్యుల ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఆయనకు గండపెండెరం తొడిగి సత్కరించారు బుధవారం హైదరాబాద్ లో సంఘం సమావేశ మందిరంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅథితి గా తెలంగాణ అప్పిలేట్ ట్రిబ్యునల్ శాఖ సభ్యులు సీతాలక్ష్మి హాజరై ప్రసంగించారు. ప్రస్తుత జీఎస్టీ చట్టంలో వస్తున్న అనేకమైన మార్పులు చేర్పులపై సభ్యులకు అవగాహన పెంచడంలో తెలంగాణ ట్యాక్స్ ప్రాక్టీషనర్ల సంఘం నగేశ్ రంగి అధ్యక్షతన రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన సమావేశాలను ఆమె అభినందించారు.

ఈ కార్యక్రమంలో సంఘ సీనియర్ సభ్యులు మరియు ప్రధాన సలహాదారు శ్రీ పీవీ సుబ్బారావు ప్రసంగిస్తూ గత రెండు సంవత్సరాలుగా సంఘం నిర్వహించిన కార్యక్రమాల ఆవశ్యకతను ప్రాధాన్యతను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నలుమూలల నుండి హాజరైన సభ్యుల సమక్షంలో పాలకమండలి సభ్యులు అధ్యక్షుడిగా పదవీకాలం ముగిసిన తమ ప్రియతమ అధ్యక్షుణికి గజమాలలతో సత్కరించి గండపెండేరము అలంకరించారు. పలువురు సంఘ మాజీ అధ్యక్ష కార్యదర్శులు హాజరై ఆధ్యక్షుణి సేవలు కొనియాడారు. అనంతరం నూతనంగా ఎన్నికైన పాలకమండలి సభ్యుల కు బాధ్యతలు అప్పగించడం జరిగింది. వారితో పాటు తదితరులు పాల్గొన్నారు

## ముదిరాజులను విస్మరిస్తే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు

- ముదిరాజ్ మహాసభ మంథని నియోజకవర్గ ఇన్చార్జ్
- అట్టెం రమేష్ ముదిరాజ్




మంథని (ప్రశ్న న్యూస్ ) తెలంగాణ రాష్ట్ర సమితి ఆవిర్భావం నుంచి పార్టీ వెన్నంటి ఉంటున్న ముదిరాజులను విస్మరించడం సరైనది కాదని ముదిరాజ్ మహాసభ మంత్రి నియోజక వర్గ ఇన్చార్జి, టి ఆర్ ఎస్ వి రాష్ట్ర మాజీ కార్యదర్శి అన్నారు. బుధవారం మంత్రపురి ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 21న ప్రకటించిన బి ఆర్ ఎస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థుల జాబితాలో ముదిరాజులకు చోటు దక్కకపోవడం శోచనీయమని అన్నారు. రాష్ట్రంలో 60 లక్షల జనాభా గల ముదిరాజులకు ఒక్క సీటు కూడా కేటాయించకపోవడం పట్ల విచారం వ్యక్తం చేశారు. ముదిరాజ్ లు సామాజిక ఆర్థిక రాజకీయ రంగాలలో చైతన్యవంతులు అవుతున్న తరుణంలో టిఆర్ఎస్ అధినేత కేసిఆర్ ముదిరాజులను ప్రోత్సహించాల్సిన సమయంలో విస్మరించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరికలు

**పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి**

**ఆహ్వానించిన ఎమ్మెల్యే శ్రీధర్ బాబు**



మంథని (ప్రశ్న న్యూస్ ) మంథని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మాజీ జెడ్పిటిసి చొప్పరి సదానందం,ముత్తారం మండలం అధ్యక్షులు దొడ్డ బాలాజీ, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్యల ఆధ్వర్యంలో ముత్తారం మండలం అడవిశ్రీరాంపూర్ గ్రామ బిఆర్ఎస్ పార్టీకి చెందిన జంగా సమ్మయ్య యాదవ్ యాదవ సంఘం అధ్యక్షులు, మూగ సంపత్ ముదిరాజ్ సంఘం చైర్మన్,కలవేన సదయ్య ముదిరాజ్ సంఘం వైస్ చైర్మన్,అలవేన తిరుపతి ముదిరాజ్ సంఘం కార్యదర్శి,మూగ రాజేశం టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,కుక్కల మల్లేష్ టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,తుమ్మల శ్రీనివాస్ టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, పాండవుల స్వామి టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రైమరీ స్కూల్ చైర్మన్,టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు 20 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఎఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే శ్రీధర్ బాబు పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో ముత్తారం సర్పంచ్ తూటీ రజిత రఫీ, బియ్యని శివకుమార్,వాజిద్ పాషా,అల్లం కుమారస్వామి, గాదం శ్రీనివాస్,బక్కతట్ల కుమార్,కోల విజయ్,వార్డు సభ్యులు ఆకోజు అశోక్,మూగ రజిత రవీందర్,బోనగాని రమేష్,తుమ్మల లక్ష్మి సదానందం,సీనియర్ నాయకులు చొప్పరి రాజాలు, చొప్పరి సదయ్య,తోడేటి శశి కుమార్,మండల రమేష్,దాసరి చంద్రమౌళి,తీగల సత్యనారాయణరావు,నరేడ్ల సదానందం,రత్న కొమురయ్య, బోయిని రాజనర్సయ్య,సుధాటి సంపత్ రావు,ఎండి రజాక్,రత్న రవి,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ నియోజకవర్గం లో బిఆర్ఎస్ విజయం తథ్యం

**: పెద్దిటి బుచ్చిరెడ్డి**



ఉప్పల్ (ప్రశ్న న్యూస్) ఉప్పల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా బండారి లక్ష్మారెడ్డి ని ముఖ్యమంత్రి కేసీఆర్ అభ్యర్థిగా ప్రకటించినందుకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని ఉప్పల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పెద్దిటి బుచ్చిరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గంలో సేవా కార్యక్రమాలతో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును తెచ్చుకొని నియోజకవర్గ ప్రజలకు ఏ ఆపదొచ్చిన నేనున్నాను అనే నాయకుడు బండారి లక్ష్మారెడ్డి అని సేవగుణంలో అతనికి సాటి ఎవరూ లేరని, ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు, బండారి లక్ష్మారెడ్డి సేవా కార్యక్రమాలు నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదం తో రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఉప్పల్ నియోజకవర్గంలో అత్యధిక మెజార్టీతో బిఆర్ఎస్ పార్టీ జెండాను ఎగరవేస్తామని బుచ్చిరెడ్డి అన్నారు.

# పరిశ్రమలు వెళ్లిపోవడానికి జగనే కారణం

నియోజకవర్గంలోకి ప్రవేశించింది. నూజివీడు అసెంబ్లీ నియోజకవర్గ ఇన్ ఛార్జి ముద్దరబోయిన వెంకటేశ్వరరావు నేతృత్వంలో లోకేశ్ కు ఘనస్వాగతం లభించింది. అనంతరం యువగళం పాదయాత్ర మీర్జాపురం శివారు క్యాంప్ సైట్ కు చేరుకుంది. అంతకుముందు, గన్నవరంలో లోకేశ్ రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు.

### సైకో పాలనతో పరిశ్రమలు తరలిపోతున్నాయి

కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మల్లవల్లిలో 1400 ఎకరాలను కొంత మంది నాయకులు భూములు కొట్టేయడానికి ప్రయత్నిస్తే మేం పోరాడాం. జగన్ విధ్వంసంతో పరిపాలన మొదలు పెట్టాడు. ప్రజావేదిక కూల్చి పరిపాలన మొదలు పెట్టాడు. మల్లవల్లి ఇండస్ట్రియల్ ఎస్టేట్ లో 75 వేల మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశాలు ఉన్నాయి. కేవలం సైకో పాలన వలన పరిశ్రమలు ఇతర రాష్ట్రాలకు తరలిపోతున్నాయి. అశోక్ లేలాండ్ లాంటి అనేక కంపెనీలు తీసుకొస్తే జగన్ ఆ కంపెనీలను తరిమేస్తున్నాడు.

### ఆ భూముల్లో పేదలకు ఇళ్లు నిర్మించి ఇస్తాం

నిరుపేద కుటుంబాలకు ఇవ్వడానికి టీడీపీ ప్రభుత్వం మల్లవల్లిలో 100 ఎకరాలు కేటాయించింది. జగన్ ప్రభుత్వం వచ్చి కనీసం ఆ భూముల్లో పేదలకు ఇళ్లు కట్టలేదు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మల్లవల్లిలో పేదలకు కేటాయించిన 100 ఎకరాల్లో పేదలకు ఇళ్లు నిర్మించి ఇస్తాం.

### పట్టిసీమ కాలువ వద్ద లోకేశ్ సెల్ఫీ చాలెంజ్

దేశ చరిత్రలో తొలిసారిగా పట్టిసీమ ఎత్తిపోతల పథకం ద్వారా గోదావరి-కృష్ణా నదుల అనుసంధానానికి శ్రీకారం చుట్టిన అపర భగీరథుడు చంద్రన్న. ఇది గన్నవరం నియోజకవర్గం రంగన్న గూడెం వద్ద గల పట్టిసీమ కాలువ. కృష్ణా డెల్టాలో రైతుల కష్టాలు తీర్చేందుకు కేవలం 11 నెలల వ్యధిలో రూ.1360 కోట్ల వ్యయంతో 2016లో ఈ ప్రాజెక్టును పూర్తిచేశారు. రికార్డు సమయంలో పూర్తయిన ప్రాజెక్టుగా కూడా పట్టిసీమ లిమ్కా బుక్ అఫ్ రికార్డ్స్ లో స్థానం పొందింది. పట్టిసీమ ద్వారా కృష్ణాడెల్టాలోని రైతులకు ఖరీఫ్ సీజన్లో పుష్కలంగా సాగునీరు అందించే లక్ష్యంతో చేపట్టగా, ఈ ప్రాజెక్టు ఫలితాలను 2016-19 నడుమ మూడు సీజన్లలో రైతులు కళ్లారా చూశారు. విధ్వంసక పాలకుడు జగన్ నాలుగేళ్లుగా ఈ ప్రాజెక్టును పట్టించుకోకుండా తాజాగా చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందంగా వ్యవహరిస్తున్నాడు.

# బ్రిక్స్‌లో 6 దేశాలకు కొత్తగా సభ్యత్వం

బ్రిక్స్ కూటమిని ఆయన ముఖ్యమైన సమూహంగా అభివర్ణించారు. ప్రపంచంలోని అన్ని దేశాలు, ప్రజల శ్రేయస్సు, గౌరవం, ప్రయోజనాల కోసం సహకారం అందివ్వడానికి ఎదురుచూస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు మహ్మద్ బిన్ జాయెద్ ట్వీట్ చేశారు.కూటమిలోకి కొత్త సభ్యులను చేర్చుకోవడం వల్ల బలోపేతం అవుతుందని భారత్ ఎప్పుడూ విశ్వసిస్తుందని ప్రధాని మోదీ అన్నారు. 15వ బ్రిక్స్ సమ్మిట్ లో మాట్లాడిన ప్రధాని మోదీ.. బ్రిక్స్ విస్తరణకు భారత్ ఎప్పుడూ మద్దతు ఇస్తుందని తెలిపారు. 'బ్రిక్స్ విస్తరణకు భారత్ ఎప్పుడూ మద్దతు ఇస్తుంది. కూటమిలోకి కొత్త సభ్యులను చేర్చుకోవడం ద్వారా బ్రిక్స్ సంస్థగా బలోపేతం అవుతుందని బారత్ ఎప్పుడూ విశ్వసిస్తుంది' అని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. మూడ్రోజుల పాటు జరిగిన సదస్సులో ఎన్నో సానుకూల ఫలితాలు వచ్చాయని మోదీ ప్రశంసించారు. 'ఈ 3 రోజుల పాటు జరిగిన సమావేశంలో చాలా సానుకూల ఫలితాలు వెలువడినందుకు నేను సంతోషిస్తున్నా' అని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు.అర్జెంటీనా, ఈజిప్ట్, ఇథియోపియా, ఇరాన్, సౌదీ అరేబియా, యూనైటెడ్ అరబ్ ఎమిరేట్స్ దేశాలను పూర్తి సభ్యులుగా ఆహ్వానిస్తూ దక్షిణాఫ్రికా జోహెన్నెస్‌బర్గ్ డిక్లరేషన్ 2ను గ్రూప్ ఆమోదం తెలిపినట్లు దక్షిణాఫ్రికా అధ్యక్షుడు, బ్రిక్స్ చైర్ సిరిల్ రమఫోసా ప్రకటించారు. ఈ కొత్త దేశాలు జనవరి 1వ తేదీ 2024 నుంచి బ్రిక్స్ కూటమిలో పూర్తి స్థాయి సభ్య దేశాలుగా మారతాయి.

# మీరు లీడర్లు కాదు.. ఓటర్లు

నిర్వహించారు. ముదిరాజులు మీటింగ్ లు పెట్టాలనుకున్నారు. అన్ని పార్టీలు కలిసి బీసీలకు సింహభాగం సీట్లు ఇవ్వాలని తీర్మానించుకున్నారు. కానీ అన్ని సీట్లు ఇవ్వకుండా భారత రాష్ట్ర సమితి అధినేత ముష్టి వేసినట్టు జరిపారని బీసీ సంఘాల నాయకులు అంటున్నారు.

# మునుగోడు ఉప ఎన్నిక తర్వాత

ఇక మునుగోడు ఉప ఎన్నిక సమయంలో వామపక్ష పార్టీల సహకారం కోరిన కేసీఆర్ సాధారణ ఎన్నికల్లో వారితో పొత్తు ఉంటుందని ప్రకటించినా వారు కోరుకుంటున్న స్థానాలకు కూడా అభ్యర్థులను ప్రకటించి మొండి చేయి చూపారు. ఇక 20 నుంచి 25 మంది భారత రాష్ట్ర సమితి సిట్టింగ్ లను మారుస్తారని ప్రచారం మొదటినుంచి జరిగింది. పార్టీ తరఫున చేయించిన సర్వేల్లోనూ ఇదే అభిప్రాయం వ్యక్తం అయింది. సిట్టింగ్ ఎమ్మెల్యేలో పలువురు రెండుసార్లు గెలిచినవారు ఉండగా మరికొందరు మూడుసార్లు గెలుపొందిన వారు కూడా ఉన్నారు. దీంతో వారిపై ప్రజల్లో కొంత వ్యతిరేకత ఏర్పడటం పాటు రాజకీయంగాను సొంత పార్టీలోనే వారి పట్ల అసంతృప్తులు, అసమ్మతులు పెరిగిపోయాయి. క్షేత్రస్థాయిలో ఇంత ప్రతికూల పరిస్థితులు ఉన్నప్పటికీ పెద్ద సంఖ్యలో సిట్టింగ్ల వైపే కేసీఆర్ మొగ్గు చూపారు. సిట్టింగ్ ల నుంచి వచ్చిన ఒత్తిడికి తలొగ్గడంతో పాటు వారికి సీటు ఇవ్వకుంటే పార్టీ మారతారని ఆందోళన కూడా ఒక కారణమని తెలుస్తోంది. ఇదే సమయంలో ప్రభుత్వం పై సానుకూలత ఉందని సీఎం కేసీఆర్ భావిస్తున్నట్టు, ఎమ్మెల్యే అభ్యర్థి ఎవరన్నది కాకుండా ముఖ్యమంత్రిగా తనను చూసి, పార్టీని చూసి మాత్రమే ప్రజలు ఓట్లు వేస్తారని ఉద్దేశంతో ఆయన ఉన్నారని తెలుస్తోంది.

### 58 మంది వారే

కేసీఆర్ ప్రకటించిన బీఆర్ఎస్ అభ్యర్థుల జాబితాలో సగం మంది ఓసిలే ఉన్నారు. మొత్తం 115 మంది అభ్యర్థుల్లో 58 మంది ఓసి అభ్యర్థులే. ఇందులో రెడ్డి సామాజిక వర్గం వారు 40 మంది, వెలమ సామాజిక వర్గం వారు 11 మంది, కమ్మ సామాజిక వర్గం వారు ఐదుగురు, బ్రాహ్మణులు, వైశ్యులు ఒక్కొక్కరు చొప్పున ఉన్నారు. బీసీల నుంచి 23 మందికి అవకాశం కల్పించారు. అన్ని పార్టీలు బీసీలకు సీట్లు పెంచాలంటూ డిమాండ్లు చేసినప్పటికీ దానిని కేసీఆర్ లెక్కపెట్టలేదు. ఇక టికెట్ల విషయంలో అసంతృప్తులు, అలకలు రాకుండా ఉండేందుకు కేసీఆర్, హరీష్ రావు వారం పది రోజుల నుంచి తీవ్ర కసరత్తు చేసినప్పటికీ ప్రయోజనం లేకుండా పోయింది. జాబితా ప్రకటించిన తర్వాత అసంతృప్తులు బాహాటంగానే విమర్శలు చేయడం ప్రారంభించారు. ఖానాపూర్ సిట్టింగ్ ఎమ్మెల్యే రేఖా నాయక్ కాంగ్రెస్ తీర్థం పుచ్చుకుంటుండగా కొందరు నేతలు పార్టీకి రాజీనామా చేశారు. మరికొందరు సోషల్ మీడియా వేదికగా తమ అసంతృప్తి వెల్లగక్కారు.

# తమిళిసైతో కేసీఆర్ ప్రత్యేక భేటీ

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) గత కొంతకాలంగా జరుగుతున్న పరిణామాలను పరిశీలిస్తే తెలంగాణ ప్రభుత్వానికి, రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ కు ఏమాత్రం సఖ్యత లేదన్న విషయం తెలుస్తుంది. బాహాటంగా విమర్శలు గుప్పించుకునే స్థాయికి ఈ విభేదాలు ముదిరాయి. ఈ నేపథ్యంలో, నేడు కీలక పరిణామం చోటుచేసుకుంది.

సీఎం కేసీఆర్ రాజ్ భవన్ కు వెళ్లడమే కాదు, అక్కడ గవర్నర్ తమిళిసైని కలవడం అత్యంత చర్చనీయాంశంగా మారింది. గవర్నర్ తో సీఎం కేసీఆర్ సమావేశం దాదాపు 20 నిమిషాల పాటు సాగినట్టు తెలుస్తోంది. అయితే ఈ భేటీలో పెండింగ్‌లో ఉన్న గవర్నర్ కోటా ఎమ్మెల్సీలపై చర్చించినట్టు తెలుస్తోంది. వాటితో పాటు పెండింగ్‌లో ఉన్న బిల్లులపై కూడా గవర్నర్ వద్ద కేసీఆర్ ప్రస్తావించినట్టు సమాచారం.

దాదాపు 20 నిమిషాల పాటు సమావేశం తర్వాత.. పట్నం మహేందర్ రెడ్డితో ప్రమాణ స్వీకారం చేపించారు. ఆ తర్వాత సీఎం కేసీఆర్, కేబినెట్ మంత్రులందరితో కలిసి గవర్నర్ గ్రూప్ ఫొటో దిగారు.

# పథకాలు లభించని వారికి మరో ఛాన్స్

డిసెంబర్ 2022 నుంచి జూలై 2023 వరకు వివిధ పథకాలకు అర్హులైన 2,62,169 మందికి రూ.216.34 కోట్లను సీఎం జగన్ బటన్ నొక్కి మరీ లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేశారు. గురువారం రోజు క్యాంపు కార్యాలయంలో ఆ కార్యక్రమాన్ని నిర్వహించారు. కొత్తగా అర్హత పొందిన మరో లక్షఆ 49 వేల 875 మందికి పెన్షన్లు, 4 327 మందికి ఆరోగ్య శ్రీ కార్డులు, 2 లక్షల 312 మందికి రేషన్ కార్డులు, 12 వేల 69 మందికి ఇళ్ల పట్టాలను కూడా రాష్ట్ర ప్రభుత్వం అందించింది. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ.. కులం, మతం, ప్రాంతం, పార్టీ చూడకుండా పథకాలు అందజేస్తున్నామని అన్నారు.

ఏ కారణం చేతనైనా పథకాలు లబ్ధి అందని వారికి కూడా అందజేస్తున్నామన్నారు. అధికారం అంటే అజమాయిషీ కాదని, ప్రజల పట్ల మమకారం చూడపం అని వివరించారు. కొత్త పింఛన్లు, బియ్యం, ఆరోగ్య శ్రీ కార్డులు అందజేస్తున్నామని స్పష్టం చేశారు. ఇలా పింఛన్ల సంఖ్య మొత్తం 64 లక్షల 27 వేలకు చేరుకుందన్నారు. గత ప్రభుత్వంలో వెయ్యి రూపాయలుగా ఉన్న పింఛన్ ను 2750 రూపాయలకి చేర్చిందన్నారు. జగనన్న చేదోడు ద్వారా 43 వేల 131 మందికి సాయం అందిస్తున్నట్లు స్పష్టం చేశారు.

# మంత్రిగా మహేందర్ రెడ్డి ప్రమాణం

మంత్రి పదవిలో రెండు నుంచి మూడు నెలలే ఉండే అవకాశం ఉంది. వచ్చే మూడు నెలల్లో తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. పట్నం మహేందర్ రెడ్డి నాలుగుసార్లు తాండురు ఎమ్మెల్యేగా గెలిచారు. మహేందర్ రెడ్డి 2014లో టీడీపీ నుంచి గెలిచారు. ఆ తర్వాత బీఆర్ఎస్ లో చేరారు. రవాణా శాఖ మంత్రిగా పని చేశారు. ప్రమాణస్వీకారం కార్యక్రమంలో చాలా రోజుల తర్వాత గవర్నర్, సీఎం కలిశారు.

### పదవి అంగీకరించినంత మాత్రాన మెత్తబడ్డట్లు కాదు - మహేందర్ రెడ్డి

మంత్రి పదవి తీసుకోవడానికి అంగీకరించినంత మాత్రాన తాను మెత్తబడినట్లు కాదని ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీపై పరిస్థితిని బట్టి నిర్ణయం తీసుకుంటానని మీడియాతో వ్యాఖ్యనించారు. గత ఎన్నికల్లో తాండూరు నుంచి పోటీ చేసిన మహేందర్ రెడ్డి స్వల్ప తేడాతో కాంగ్రెస్ అభ్యర్థి పైలట్ రోహిత్ రెడ్డి చేతిలో ఓడిపోయారు. అయితే తర్వాత రోహిత్ రెడ్డి బీఆర్ఎస్‌లో చేరారు. సిట్టింగ్‌లు అందిరికీ టిక్కెట్లు ఇవ్వాలనుకున్న కేసీఆర్ ఫిరాయింపు ఎమ్మెల్యేలకూ అదే చాన్స్ ఇచ్చారు. దీతో మహేందర్ రెడ్డి పార్టీ మారిపోతారన్న ప్రచారం ఊపందుకుంది. కానీ అనూహ్యంగా ఆయనకు కేసీఆర్ కేబినట్ లో చోటు కల్పిస్తున్నారు. మహేందర్ రెడ్డి పార్టీ మారకుండా బుజ్జగించేందుకు కేసీఆర్ మంత్రి పదవి ఆఫర్ చేశారని బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి.

# ప్రతీకారం వ్యూహంతో కాంగ్రెస్ అడుగులు

చేయిస్తునే తమ పార్టీ టికెట్ పై గెలిచి బీఆర్ఎస్ లో చేరిన 12 మంది ఎమ్మెల్యేలను ఓడించడానికి కాంగ్రెస్ వ్యూహకర్త సునీల్ కనుగోలు ప్రత్యేక వ్యూహాన్ని రూపొందిస్తున్నట్లు సమాచారం. తమ పార్టీలో చేరిన 12 మంది ఎమ్మెల్యేలో ఆసిఫాబాద్ ఎమ్మెల్యే ఆత్రం సక్కుకు మాత్రమే కేసిఆర్ టికెట్ ఖరారు చేయలేదు.ఇదిలా ఉండగా మహేశ్వరం నియోజకవర్గంలో కాంగ్రెస్ తరఫున పోటీ చేసిన సబితా ఇంద్రారెడ్డి బీఆర్ఎస్ లో చేరగా, ఆమెకు కేసీఆర్ మంత్రిపదవి ఇచ్చారు. రాష్ట్ర మంత్రివర్గం లోని ఇద్దరు మహిళా సభ్యుల్లో ఆమె ఒకరు. అలాగే ఎల్ బి.నగర్ శాసనసభ్యుడు డి. సుధీర్ రెడ్డికి కార్పోరేషన్ చైర్మన్ పదవి కట్టబెట్టగా మిగతా వాళ్లకు పదవులు దక్కలేదు. ఫిరాయింపుల నిరోధక చట్టం పరిధిలోకి రాకుండా గత ఎన్నికల్లో కాంగ్రెస్ తరఫున గెలిచిన12 మంది శాసన సభ్యులు ఏకమై కాంగ్రెస్ శాసనసభా పక్షాన్ని బీఆర్ఎస్ లో విలీనం చేశారు. ఈ ఎమ్మెల్యేల్లో బీరం హర్షవర్ధన్ రెడ్డి (కొల్లాపూర్), చిరుమర్తి లింగయ్య (నకిరేకల్), కందాల ఉపేందర్ రెడ్డి (పాలేరు), హరిప్రియ నాయక్ (ఇల్లందు), వనం వెంకటేశ్వర రావు (కొత్తగూడెం), రేగా కాంతారావు (పినపాక), పైలట్ రోహిత్ రెడ్డి (తాండూరు), గండ్ర వెంకటరమణారెడ్డి (భూపాలపల్లి), జె. సురేందర్ (ఎల్లారెడ్డి) ఉన్నారు.దాంతో శాసనసభలో కాంగ్రెస్ సంఖ్యాబలం19 నుంచి ఒక్కసారిగా 6కు పడిపోయింది. ఇక హుజూర్ నగర్ నుంచి విజయం సాధించిన ఉత్తమ్ కుమార్ రెడ్డి నల్లగొండ లోక్ సభ స్థానానికి పోటీ చేసి విజయం సాధించారు.దీంతో ఆయన ఎమ్మెల్యే పదవికి రాజీనామ చేయడంతో జరిగిన ఉప ఎన్నికలో బీఆర్ఎస్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి విజయం సాధించారు.కాంగ్రెస్ తరఫున గెలిచి బీఆర్ఎస్ లో చేరిన ఎమ్మెల్యేలపై బలమైన అభ్యర్థులను పోటీకి దించడానికి కాంగ్రెస్ సిద్ధమైనట్లు తెలుస్తోంది. కొల్లాపూర్ నుంచి జూపల్లి క్రిష్ణారావును, కొత్తగూడెం నుంచి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కాంగ్రెస్ పోటీకి దించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఎల్.బి.నగర్ అభ్యర్థిగా మధు యాష్కీ గౌడ్ ను పోటీకి దించే విషయాన్ని కాంగ్రెస్ పరిశీలిస్తోందని సమాచారం. టికెట్లు దక్కని బీఆర్ఎస్ నేతలు తమ పార్టీలో చేరే అవకాశాలున్నాయని కాంగ్రెస్ భావిస్తోంది. మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు పార్టీ మారే విషయంపై తమ అనుచరులతో మాట్లాడారు. తనకు పాలేరు టికెట్ ఇవ్వాలని కాంగ్రెస్ నాయకత్వాన్ని అడిగినట్లు తెలుస్తోంది.అదే విధంగా బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం కూడా కాంగ్రెస్ వైపు చూస్తున్నారు.

# అల్లుడిపై అనర్హత.. ఎమ్మెల్యేగా అత్త

గద్వాల్ / హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ఓ వైపు త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల కోసం తెలంగాణలో రాజకీయ పార్టీలు నేతలు కసరత్తు చేస్తుంటే మరోవైపు ఇప్పటికే ఉన్న సిట్టింగ్ ఎమ్మెల్యేల ఎన్నిక చెల్లదంటూ హైకోర్టు కీలక తీర్పులు ఇస్తోంది. ఇప్పటికే కొత్తగూడెం బీఆర్ఎస్ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వర్ రావుపై హైకోర్టు అనర్హత వేటు వేయగా ఆయన సుప్రీం కోర్టును ఆశ్రయించి స్టే తెచ్చుకున్నారు. కాగా ఇప్పుడు గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డిపై తెలంగాణ హైకోర్టు అనర్హత వేటు వేసింది. 2018 ఎన్నికల సమయంలో ఎలక్షన్ కమిషన్‌కు తప్పుడు అఫిడవిట్ సమర్పించారంటూ వేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం ఆయనపై వేటు వేసింది. కృష్ణమోహన్ రెడ్డి ఎన్నిక చెల్లదంటూ తీర్పునిచ్చింది. దీంతో తర్వాతి స్థానంలో ఉన్న డీకే అరుణను గద్వాల ఎమ్మెల్యేగా హైకోర్టు ప్రకటించింది. కృష్ణమోహన్ రెడ్డిపై అనర్హత వేటుతో పాటు 3 లక్షల జరిమానా కూడా విధించింది హైకోర్టు. ఆ మూడు లక్షల్లో 50 వేల రూపాయలను డీకే అరుణకు ఇవ్వాలంటూ ఆదేశించింది. ఇప్పటికే పలువురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఎన్నికలు చెల్లవని ఆరోపిస్తూ తెలంగాణ హైకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. మంత్రి శ్రీనివాస్ గౌడ్ కూడా అఫిడవిట్ ట్యాంపరింగ్ చేశారంటూ పిటిషన్ దాఖలు కాగా ఆ వ్యవహారంలో నాటకీయ పరిస్థితులు నెలకొన్నాయి. అంతకుముందు కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వర రావు విషయంలోనూ హైకోర్టు ఇదే తీర్పునిచ్చింది. కాగా ఆయన సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించగా.. విచారించిన ధర్మాసనం ఆ తీర్పుపై స్టే విధించింది. ఇప్పుడు మరోసారి గద్వాల ఎమ్మెల్యే విషయంలో కూడా ఇలా జరగగా మరి కృష్ణమోహన్ రెడ్డి తర్వాతి స్టెప్ ఏంటీ అన్నది సర్వత్ర ఉత్కంఠగా మారింది. వనమాలాగే కృష్ణమోహన్ రెడ్డి కూడా సుప్రీం కోర్టుకు వెళ్లి హైకోర్టు తీర్పుపై స్టే తెచ్చుకుంటారా అన్న చర్చ కూడా జరుగుతోంది.

# 'కమ్మ'దనం కరువైన తెలుగుదేశం పార్టీ

వెనుక నమ్ముకున్న వర్గమే కారణం కావడం విశేషం.ఆంధ్రుల ఆత్మగౌరవం కోసమే తెలుగుదేశం పార్టీని స్థాపించినట్లు ఒక స్లోగన్ బలంగా వినిపించింది. ఇప్పటికీ వినిపిస్తూనే ఉంటుంది. అయితే ఇందులో వాస్తవం ఉండవచ్చు కానీ కమ్మ సామాజిక వర్గం అధికారాన్ని దక్కించుకోవడానికే అన్న అపవాదు అయితే ఒకటి ఉంది.అయితే తెలుగుదేశం పార్టీ ఎన్నో సంక్షోభాలను చవిచూసింది. దానికి సూత్రధారులుగా కమ్మ సామాజిక వర్గం నేతలే ఉండడం విశేషం. 1984లో నాదెండ్ల భాస్కరరావు ఎన్టీఆర్ కు వెన్నుపోటు పొడిచారు. అధికారాన్ని హస్తగతం చేసుకున్నారు.ఎన్టీఆర్ తిరిగి అధికారాన్ని పొందగలిగారు ప్రజామోదాన్ని పొందారు. 1995లో చంద్రబాబు టిడిపిలో సంక్షోభానికి కారణమయ్యారు. అయితే ఈ ఇద్దరు నేతలు కమ్మ సామాజిక వర్గానికి చెందిన వారే కావడం గమనార్హం. ప్రస్తుతం తెలుగుదేశం పార్టీకి కమ్మ సామాజిక వర్గం మద్దతు బలంగా ఉంది. కానీ కొడాలి నాని, వల్లభనేని వంశీ లాంటి నేతలు తెలుగుదేశం పార్టీ పతనాన్ని కోరుకుంటున్నారు. వైసీపీలో ఉంటూ ఎన్ని రకాల విమర్శలు చేయాలో చేస్తున్నారు.ఇటువంటి సమయంలో తెలుగుదేశం పార్టీ నుంచి ఎంపికైన ఎంపీలు టిడిపికి దూరంగా ఉంటున్నారు. గల్లా జయదేవ్, కేశినేని నానీ లు ఇద్దరూ కమ్మ సామాజిక వర్గానికి చెందిన వారే. టిడిపికి అత్యంత బలమైన ప్రాంతాల్లో ఎంపీలు. టిడిపి క్రియాశీలక కార్యక్రమాలకు వీరు దూరంగా ఉండటం కొత్త సంకేతాలను ఇస్తోంది. మీరు కూడా సంక్షోభాలకు కారణమవుతారా అన్న ప్రశ్న ఉత్పన్నమవుతోంది. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపొందాలని కమ్మ సామాజిక వర్గీయులు బలంగా కోరుతున్నారు. వృత్తిరీత్యా వివిధ దేశాల్లో స్థిరపడిన కమ్మ ప్రముఖులు సంఘటితమవుతున్నారు. భారీగా పెట్టుబడులు పెట్టేందుకు కూడా ముందుకు వస్తున్నారు. ఈ దశలో పార్టీలో ఉన్న ఆ సామాజిక వర్గం నేతలు ఎందుకు దూరం అవుతున్నారు అన్నది ఆలోచించాల్సిన విషయమే. అయితే దీనికి యువనేత నారా లోకేష్ కారణమన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. క్రమేపి పార్టీపై చంద్రబాబుకు పట్టు తప్పుతోందని లోకేష్ హ్యాండ్ వార్లోకి వస్తుందని ఈ క్రమంలో కమ్యూనికేషన్ గ్యాప్ ఫలితమే ఆ నేతల ఎడబాటుకు కారణమని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అయితే దీనిని అదునుగా తీసుకుంటున్న వైసీపీ ఈ విభేదాలకు మరింత ఆజ్యం పోసే ప్రయత్నం చేస్తోంది.

# భార్యతో మాట్లాడాడని దాడి

**మదనపల్లె** తన భార్యతో మాట్లాడుతున్నాననే అనుమానంతో భాను అనే వ్యక్తి తన పై కర్రతో దాడి చేశాడని బాధితుడు నాగరాజు ఆరోపించారు. మదనపల్లె జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నందు అతడిని చికిత్సల కోసం కుటుంబ సభ్యులు తీసుకొచ్చారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ మదనపల్లె రూరల్ మండలం చిప్పిలికి చెందిన భాను నా భార్యతో ఎందుకు మాట్లాడుతున్నావని అడుగుతూ కర్రతో తన పై దాడి చేశాడని నాగరాజు ఆరోపించాడు. ఈ దాడిలో గాయపడిన తనను కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం జిల్లా ఆస్పత్రికి తరలించారని చెప్పారు.

# పేరుకుపోయిన మురికి కంపు

**కౌతాళం** మండలం కేంద్రమైన ఐదో వార్డ్ ఎస్సీ కాలనీలో. డ్రైనేజ్ కాలువల లేక మురికి కంపు పేరుకొని కంపుకొడుతున్నయని డ్రైనేజీలు లేక మురికి నీరు చేరి కాలనీవాసులు విష జ్వరాలతో బాధపడుతున్నారనీ గత రెండు సంవత్సరాల నుండి పంచాయతీ అధికారులను ఎన్నిసార్లు విన్నవించుకున్న. పట్టించుకోని నాధుడే లేడు మా కాలనీవాసులపై దయ ఉంచి. డ్రైనేజ్ కాలువలు శుభ్రం చేయాలని ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి రాజ బాబు డిమాండ్ చేశారు. వారు మాట్లాడుతు అధికారులు నిర్లక్ష్య వైఖరి వ్యవహరిస్తున్నారని చూసి చూడనట్టుగా వెళ్తున్నారని డ్రైనేజీలు వ్యవస్థ శుభ్రం చేసి గరుసు రోడ్లు వేయవలసిందిగా. అలాగే ఖాళీల్లో ఉన్న విద్యుత్తు స్తంబాలు శితీల అవస్థలో చేరడం వల్ల సిమెంట్ హెచ్చులు ఊడి పడి కాలనీవాసులకు భయం ఆందోళనలకు గురి చేస్తున్నాయి తక్షణమే వీటి స్థానంలో కొత్త విద్యుత్ స్తంభాలు వేయవలసిందిగా విద్యుత్ అధికారులను మేము డిమాండ్ చేస్తున్నామని కాలనీవాసులు. బీమా. లింగన్న , నరసప్ప ,సునీల్ గాబ్రియల్ ,రాజ్ కుమార్, వాపోయారు. అధికారులు స్పందించి డ్రైనేజీలు వ్యవస్థ బగు చేయాలనీ కోరారు.

# భారీ వర్షాలతో అల్లాడుతున్న హిమాచల్‌ప్రదేశ్

సిమ్లా (ప్రశ్న న్యూస్) భారీ వర్షాలతో హిమాచల్ ప్రదేశ్ అల్లాడుతోంది. జిల్లాలో భారీ వర్షం కారణంగా కొండచరియలు విరిగిపడటంతో ఏడు భవ నాలు కూలిపోయాయి. ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. బస్టాండ్‌కు ఆనుకుని ఉన్న ఏడు భవనాలు కూలిపోతున్నట్లు వీడియోలో స్పష్టంగా కనిపించింది. భారీ వర్షాల కారణంగా భవనాల్లో పగుళ్లు ఏర్పడి మూడు రోజుల క్రితమే వాటిని ఖాళీ చేయించామని నరేష్ వర్మ అనే అధికారి తెలిపారు. ఎడతెరిపి లేని వర్షాలు, కొండచరియలు విరిగిపడడంతో హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లో మరో 13 మంది మృతి చెందారు. హిమాచల్ ప్రదేశ్‌లో 12 మంది మరణించగా, ఉత్తరాఖండ్‌లోని పౌరి జిల్లాలో బుధవారం మరొకరు మరణించారు. 400కు పైగా రోడ్లు మూసుకుపోయాయని, పలు ఇళ్లు దెబ్బతిన్నాయని అధికారులు తెలిపారు. భారత వాతావరణ శాఖ రెండు రాష్ట్రాల్లో రెడ్, ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. రాబోయే 24 గంటలలో సిమ్లాతో సహా రాష్ట్రంలోని ఆరు జిల్లాల్లో అతి భారీ వర్షాలతో కూడిన భారీ నుంచి అతి భారీ వర్షాలుకురుస్తాయని అంచనా వేసింది.సిమ్లా, సిర్మౌర్, కాంగ్రా, చంబా, మండి, హమీర్‌పూర్, సోలన్, బిలాస్‌పూర్తో పాటు తొమ్మిది జిల్లాలకు ఒక మోస్తరు నుంచి భారీ వర్ష హెచ్చరిక జారీ చేశారు. కాంగ్రా, కులు, మండి, సిమ్లా, సోలన్ సిర్మౌర్ జిల్లాల్లో కొన్ని ప్రాంతాలకు రెడ్ అలర్ట్ హెచ్చరిక జారీ చేశారు వాతావరణ శాఖ అధికారులు. గురువారం భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ సంస్థ ఆరెంజ్ హెచ్చరికను కూడా జారీ చేసింది. భారీ వర్షాల దృష్ట్యా, సిమ్లా, మండి, సోలన్ జిల్లాల్లో బుధవారం నుంచి రెండు రోజుల పాటు అన్ని పాఠశాలలు, కళాశాలలకు సెలవులు ప్రకటించారు. కులు-మండి రహదారి కుండపోత వర్షాల కారణంగా కులు జిల్లాలో బుధవారం వందలాది వాహనాలు నిలిచిపోయాయి. పండోహ్ మీదుగా ఉన్న ప్రత్యామ్నాయ మార్గం కూడా దెబ్బతింది. శిథిలాల తొలగింపు పనులు జరుగుతున్నాయి. జాతీయ రహదారి 21 (మండి-కులు రహదారి), ఎన్ హెచ్ 154 (మండి-పఠాన్‌కోట్) రహదారులు దెబ్బతిన్నాయి.హిమాచల్ ప్రదేశ్‌లో ఈ నెలలో వర్షాలకు సంబంధించిన సంఘటనలలో ఇప్పటి వరకు 120 మంది మరణించారు. జూన్ 24 న రాష్ట్రంలో రుతుపవనాలు ప్రారంభమైనప్పటి నుంచి మొత్తం 238 మంది మరణించారు. 40 మంది తప్పిపోయారు.

# హైదరాబాద్ చుట్టుపక్కల 10వేల ఎకరాలు ఆక్రమించిన కేసీఆర్ కుటుంబం

వికారాబాద్ (ప్రశ్న న్యూస్) వికారాబాద్ జిల్లా పర్యటనలో ఉన్న పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి.. ముఖ్యమంత్రి కేసీఆర్ సెటైర్లు వేశారు. కాంగ్రెస్ పార్టీకి భయపడిన వ్యక్తికి బీఆర్ఎస్ లో మంత్రి పదవి ఇచ్చారని రేవంత్ ఎద్దేవా చేశారు. గురువారం రోజు వికారాబాద్ జిల్లా పర్యటనలో భాగంగా.. పూడూరు మండలం మన్నేగూడలోని జేకే ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన కాంగ్రెస్ చేవెళ్ల ప్రజాగర్జన సన్నాహక సమావేశంలో రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన రేవంత్ రెడ్డి.. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పై విమర్శలు గుప్పించారు. బీఆర్ఎస్ మంత్రివర్గంలో ఒక్క మాదిగ బిడ్డకు కూడా చోటు కల్పించలేదని, అలాంటప్పుడు మాదిగ బిడ్డలు బీఆర్ఎస్ కు ఎందుకు ఓటు వేయాలని టీపీసీసీ చీఫ్ ప్రశ్నించారు. కేసీఆర్ ఒక్క ముదిరాజ్ బిడ్డకూ ఎమ్మెల్యే టికెట్ ఇవ్వలేదని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. ముదిరాజ్ బిడ్డలు తెలంగాణ వారు కారా వారు తెలంగాణ ఉద్యమంలో లేరా అని ప్రశ్నించారు. ముదిరాజ్ బిడ్డలు కేసీఆర్ కు ఎందుకు ఓటు వేయాలన్నారు. ముదిరాజ్ లను బీసీడీ నుంచి బీసీఏ లోకి మార్చేందుకు కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని.. సుప్రీం కోర్టులో ముదిరాజ్ ల తరపున వాదిస్తామని హామీ ఇచ్చారు.పాలమూరు ఎత్తిపోతల పూర్తి చేయడం ముఖ్యమంత్రి కేసీఆర్ కు ఇష్టం లేదని రేవంత్ రెడ్డి ఆరోపించారు. కృష్ణా నది జలాలు వికారాబాద్ జిల్లాకు ఎందుకు తీసుకురాలేదని ప్రశ్నిస్తే ఆంధ్రప్రదేశ్ సీఎం జగన్ అడ్డుకుంటున్నట్లు కేసీఆర్ సమాధానం చెబుతున్నారని రేవంత్ అన్నారు. జగన్ ను ప్రగతి భవన్ కు పిలిచి భోజనం పెట్టినప్పుడు ఈ విషయం కేసీఆర్ కు తెలియదా అని ప్రశ్నించారు. నీళ్లు జగన్ మోహన్ రెడ్డి తీసుకెళ్తున్నాడని, నిధులు మెగా కృష్ణా రెడ్డికి ఇచ్చారని, నియామకాలేమో కేసీఆర్ ఇంట్లోకి పోయాయని రేవంత్ రెడ్డి మండిపడ్డారు. తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం తెచ్చి రాష్ట్రంచలో దళిత గిరిజనులను ఏ విధంగా అభివృద్ధి చేసుకుంటామో డిక్లరేషన్ ద్వారా వివరిస్తామని రేవంత్ తెలిపారు. చేవెళ్ల సెంటిమెంట్ తో నిర్వహించే సభను అందరూ కలిసి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో కేసీఆర్ ఒక్క చుక్క నీరు ఇవ్వలేదని రేవంత్ రెడ్డి ఆరోపించారు. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు ద్వారా చేవెళ్ల ప్రాంతానికి రావాల్సిన నీటిని అడ్డుకున్నారని అన్నారు. గోదావరి జలాలన్నీ మావే అన్నట్లు తమ నియోజకవర్గాలకు మళ్లించుకున్నారని కేసీఆర్ పై రేవంత్ రెడ్డి మండిపడ్డారు. కేసీఆర్ ఫాంహౌజ్ చుట్టూ కాల్వలు చేసుకుని సిరిసిల్ల, గజ్వేల్ కే నీళ్లు ఇస్తా అంటున్నారని విమర్శించారు. వికారాబాద్ ప్రాంతానికి కేసీఆర్ ముఖ్యమంత్రి కాదా అని ప్రశ్నించారు. ఈ ప్రాంతంలో ఉన్న ప్రజలు ఆలోచించాలని రేవంత్ రెడ్డి కోరారు. ఇందిరమ్మ ఇళు లేని ఊరు ఉందా డబుల్ బెడ్రూమ్ ఇళ్లు ఉన్న ఊర్లు ఏమైనా ఉన్నాయా అని ప్రజలు ఆలోచించాలని రేవంత్ రెడ్డి కోరారు. వికారాబాద్ లో ఈసారి కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ నెల 26వ తేదీన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేవెళ్లలో ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మాజీ మంత్రి ఎ. చంద్రశేఖర్ జహీరాబాద్ నుంచి పోటీ చేస్తారని రేవంత్ రెడ్డి ముందే ప్రకటించారు. చేవెళ్లలో జరిగే ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ సమావేశాన్ని మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

## విద్యార్థి దశ నుంచే ట్రాఫిక్ నియమాలపై

# అవగాహన కలిగి ఉండాలి




**జగిత్యాల :** విద్యార్థి దశ నుంచే ట్రాఫిక్ నియమాలపై అవగాహన కలిగి ఉంటే రానున్న రోజుల్లో జిల్లాలో ఎలాంటి రోడ్డు ప్రమాదాలు సంభవించకుండ ఉంటాయని ట్రాఫిక్ ఎస్సై రామచంద్రం అన్నారు..గురువారం జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్ ఆదేశాల మేరకు ఆల్ఫోర్స్ జూనియర్ కళాశాల విద్యార్థులకు ట్రాఫిక్ నియమాలు, ట్రాఫిక్ గుర్తులు, రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంలోని ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్లో నిర్వహించారు.. సందర్భంగా విద్యార్థులకు మోటర్ వాహనాల చట్టం గురించి పోలీస్ చట్టాల గురించి తదితర అంశాల గురించి అవగాహన కల్పించారు. ట్రాఫిక్ నియమ నిబంధనలు విద్యార్థి దశ నుండే అలవర్చుకోవడం వల్ల రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చు అని రోడ్డు పై ప్రయాణం చేసేటప్పుడు తప్పకుండా హెల్మెట్ మరియు సీట్ బెల్ట్ ధరించ లని ఖచ్చితంగా ట్రాఫిక్ నియమాలను పాటించినట్లయితే చాలా వరకు రోడ్డు ప్రమాదాలు అరికట్టవచ్చు అని తెలియ చేయడం జరిగింది. త్రిబుల్ రైడింగ్, రాంగ్ సైడ్ డ్రైవింగ్, ర్యాష్ డ్రైవింగ్, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలను నడిపే వారికి డాక్యుమెంట్స్ లేకుండా వాహనాలు నడిపే వారికి, ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారికి,ఈ- చాలన్ ద్వారా ఫైన్ లు వేయడం జరుగుతున్నదని తెలిపినారు. మైనర్ గా ఉన్నప్పుడు వాహనాలను నడప రాదని వాహనాలు నడిపేటప్పుడు ఏదైనా ప్రమాద సంభవిస్తే తల్లిదండ్రులతో పాటు నడిపిన వారిపై కూడా కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ప్రొజెక్టర్ ద్వారా ట్రాఫిక్ నియమాలకు సంబంధించిన వీడియోలను చూపించడం జరిగింది. అనంతరం ట్రాఫిక్ ఇన్స్టిట్యూట్ లో గల ట్రాఫిక్ గుర్తులను, సిగ్నల్స్ యొక్క ఉపయోగాల ను విద్యార్థులకు తెలిపారు.ఈ కార్యక్రమం లో ట్రాఫిక్ ఎస్.ఐ రామచంద్రం,ఆర్ ఎస్సై కృష్ణ ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు, 60 మంది విద్యార్థులు, పాల్గొన్నారు.




# విడుదలయిన కింగ్ ఆఫ్ కొత్త.

పాన్ ఇండియా స్టార్ యాక్టర్ దుల్కర్ సల్మాన్ నుంచి సినిమా వస్తుందంటే క్రేజ్‌తోపాటు అంచనాలు మామూలుగా ఉండవు. ఈ స్టార్ యాక్టర్ తాజాగా కింగ్ ఆఫ్ కొత్త సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చాడు. కెరీర్‌లో తొలిసారి గ్యాంగ్ స్టర్ బ్యాక్ డ్రాప్ సినిమాలో నటించాడు. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్స్ సినిమాపై మంచి బజ్ క్రియేట్ చేశాయి. ఈ చిత్రం దుల్కర్ సల్మాన్ అభిమానులకు కావాల్సిన మాస్ ఎంటర్‌టైనింగ్ ఎలిమెంట్స్‌ను అందిస్తున్నట్టు ట్రేడ్ పండితులు చెబుతున్నారు. కథపరంగా కొత్తదనం ఏమీ లేకున్నా.. మేకింగ్ స్టైల్, ప్రజెంటేషన్, షబీర్, నైలా అద్భుతమైన యాక్టింగ్ ఈ చిత్రాన్ని పైసా వసూల్ ఎంటర్‌టైనర్‌గా మార్చేశాయని అంచనా వేస్తున్నారు. కింగ్ ఆఫ్ కొత్త పక్కా బాక్సాఫీస్ విన్నర్‌గా నిలువడం ఖాయమంటున్నారు. అభిలాష్ జోషి దుల్కర్ సల్మాన్‌ను పక్కా మాస్ అవతార్‌లో చూపించడంలో సక్సెస్ అయ్యాడని అంటున్నారు సినీ జనాలు. ఇక బీజీఎం లెవల్ సినిమా స్థాయిని మరింత పెంచినట్టు ట్రేడ్ సర్కిల్ టాక్. ఇదిలా ఉంటే కింగ్ ఆఫ్ కొత్త బాక్సాఫీస్ కలెక్షన్ల అప్‌డేట్ రావాల్సింది. గ్యాంగ్ స్టర్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కిన ఈ మూవీలో కోలీవుడ్ భామ ఐశ్వర్య లక్ష్మి లో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటించగా.. ప్రసన్న, నైలా ఉషా, చెంబన్ వినోద్, గోకుల్ సురేశ్, షమ్మీ తిలకన్, శాంతి కృష్ణ, వడా చెన్నై శరన్, అనిఖా సురేంద్రన్ కీలక పాత్రలు పోషించారు.

## సలోనికి మంచి కమ్‌బ్యాక్ అవుతుంది

'ధన 51' చిత్రంతో తెలుగు తెరకు పరిచయమైంది సలోని. 'మర్యాద రామన్న', 'బాడీగార్డ్' చిత్రం చక్కని గుర్తింపు పొందింది. పక్కింటి అమ్మాయి పాత్రలతో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. తదుపరి పలు చిత్రాల్లో ప్రత్యేక గీతాల్లో నటించారు. 'రేసుగుర్రం' చిత్రంలో అతిథి పాత్రలో మెప్పించిన ఆమె తెలుగు సినిమాలకు కొంతగ్యాప్ ఇచ్చింది. ప్రస్తుతం 'తంత్ర' చిత్రంతో రీ ఎంట్రీ ఇవ్వబోతున్నారు. 'మల్లేశం', 'వకీల్‌సాబ్' చిత్రాల ఫేం అనన్య నాగళ్ల ప్రధాన పాత్ర పోషిస్తున్న ఈ చిత్రంలో సలోని ఓ కీలక పాత్ర పోషించనున్నారు. ఫస్ట్ కాపీ మూవీస్, బి ద వే ఫిల్మ్స్, వైజాగ్ ఫిల్మ్ ఫ్యాక్టరీ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రంతో శ్రీనివాస్ గోపిశెట్టి అనే కొత్త దర్శకుడు పరిచయం అవుతున్నారు. హారర్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న ఈ చిత్రం పోస్టర్‌ను నిర్మాణ సంస్థ విడుదల చేయగా చక్కని స్పందన వచ్చింది. భయంకరమైన క్షుద్రశక్తులు అనన్యని పీడిస్తున్నట్టుగా కనపడుతున్న పోస్టర్ ఆసక్తికరంగా ఉంది.

'మగధీర'లో షేర్‌ఖాన్ లాంటి ఎన్నో వైవిధ్యమైన పాత్రలతో మెప్పించిన దివంగత నటుడు శ్రీహరి తమ్ముడి కొడుకు ధనుష్ ఈ చిత్రంతో హీరోగా పరిచయమవుతున్నాడు. ఈ మేరకు దర్శనిర్మాతలు మాట్లాడుతూ "ఫీమేల్ ఓరియెంటెడ్ లైన్‌తో రూపొందుతున్న హారర్ ఎంటర్‌టైనర్ ఇది. భారతీయ తాంత్రిక శాస్త్రం, పురాణగాథల నేపథ్యంలో ఆద్యంతం ఉత్కంఠగా స?గుతుంది. తంత్ర శాస్త్రానికి చెందిన విస్తు గొలిపే రహస్యాలను ఈ చిత్రం ద్వారా చెప్పబోతున్నాం. ఇందులో అనన్య నాగళ్లతోపాటు 'మర్యాదరామన్న' ఫేం సలోని కీ రోల్ పోషిస్తున్నారు. గాళ్ నెక్ట్స్ డోర్ రోల్‌తోపాటు గ్లామర్ పాత్రలతోనూ మెప్పించిన సలోని ఇందులో డిఫరెంట్‌గా కనిపిస్తారు. నటనకు ఆస్కారమున్న పాత్ర అది. ఇటీవల అనన్యా, సలోని, హీరోపై కీలక సన్నివేశాలను చిత్రీకరించాం. అవుట్‌పుట్‌బాగా వచ్చింది. ఈ చిత్రం టీమ్ అందరికీ మంచి పేరు తీసుకురావడంతోపాటు సలోనికి మంచి కమ్‌బ్యాక్ అవుతుంది" అని తెలిపారు.

## ఆర్‌ఎక్స్ 100కు సీక్వెల్



కార్తికేయ హీరోగా, పాయల్ రాజ్ పూత్ హీరోయిన్ గా అజయ్ భూపతి దర్శకత్వంలో రూపొంది ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఆర్‌ఎక్స్ 100 సినిమా ఎంతటి విజయాన్ని సొంతం చేసుకుందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. హీరోయిన్ ను నెగిటివ్ షేడ్స్ ఉన్న లేడీ పాత్రలో చూపించడం జరిగింది. హీరోయన్‌గా ఆ సినిమా పాయల్ కి మంచి గుర్తింపును తెచ్చి పెట్టింది. ఆ ఒక్క సినిమా హీరో కార్తికేయ, హీరోయిన్ పాయల్ రాజ్ పూత్ తో పాటు దర్శకుడు అజయ్ భూపతికి మంచి ఇమేజ్ ను తెచ్చి పెట్టింది. పాయల్ రాజ్ పూత్ పదుల కొద్ది సినిమాల్లో నటించే అవకాశం సొంతం చేసుకుంది. హీరో కార్తికేయ కూడా చాలా సినిమాల్లో నటించాడు. దర్శకుడు అజయ్ భూపతి కి కూడా మంచి క్రేజ్ దక్కింది కానీ మహాసముద్రం సినిమాను తీసి పోగొట్టుకున్నాడు. ఆర్‌ఎక్స్ 100 తో స్టార్స్ అయిన ఆ ముగ్గురు కూడా ప్రస్తుతం గడ్డు పరిస్థితులు ఎదుర్కొంటున్నారు. దర్శకుడు అజయ్ భూపతి హీరో దొరక్క ఇబ్బంది పడుతూ ఉంటే, పాయల్ రాజ్ పూత్ హీరోయిన్ పాత్రలు లేక దిక్కులు చూస్తుంది. కార్తికేయ కూడా ఓ మోస్తరు సినిమాల్లో నటిస్తూ కెరీర్ ను నెట్టుకు వస్తున్నాడు. ఇలాంటి సమయంలో కార్తికేయ సూపర్ హిట్ మూవీ 'ఆర్‌ఎక్స్ 100' సీక్వెల్ ను ప్రకటించాడు. తాజాగా ఆయన నటించిన బెదురులంక 2012 ప్రమోషన్ కార్యక్రమాల్లో పాల్గొన్నాడు. ఆ సందర్భంగా సూపర్ హిట్ మూవీ ఆర్‌ఎక్స్ 100 పార్ట్ 2 ను రూపొందించబోతున్నట్లుగా ప్రకటించాడు. ప్రస్తుతం అందుకు సంబంధించిన చర్చలు జరుగుతున్నట్లుగా కూడా కార్తికేయ పేర్కొన్నాడు. ఆర్‌ఎక్స్ 100 సినిమా తర్వాత వరుస సినిమాలు చేసిన తాను కొన్ని సినిమాల ఎంపిక విషయం లో తప్పు చేసినట్లుగా ఒప్పుకున్నాడు. కథ మరియు ఇతర విషయాలను కూడా పరిగణలోకి తీసుకున్న తర్వాత మాత్రమే ఇక ముందు సినిమాలను కమిట్ అవుతాను అంటూ కార్తికేయ చెప్పుకొచ్చాడు.

# బాలీవుడ్‌లో మరో రామాయణం

## - సీత పాత్రకు నో చెప్పిన ఆలియా భట్




రామాయణ ఇతివృత్తంతో ఇప్పటి వరకు ఎన్నో సినిమాలు వచ్చాయి. ఇటీవలే ప్రభాస్ రాముడిగా నటించిన ఆదిపురుష్ సినిమా కూడా రామాయణ ఇతివృత్తంతో వచ్చిన విషయం తెల్సిందే. ఆదిపురుష్ లో జానకి పాత్రను బాలీవుడ్ హీరోయిన్ కృతి సనన్ పోషించింది. ఇక గత కొన్నాళ్లుగా మధు మంతెన రామాయణం కథతో సినిమాను రూపొందించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. నితీష్ తివారి మరియు రవి ఉద్వావర్ దర్శకత్వంలో ఈ సరికొత్త రామాయణం సినిమా మూడు లేదా నాలుగు భాగాలుగా ప్రేక్షకుల ముందుకు రాబోతున్నట్లుగా సమాచారం అందుతోంది. రాముడి పాత్రకు గాను రణబీర్ కపూర్ ను దాదాపుగా కన్ఫర్మ్ చేసినట్లే అంటూ బాలీవుడ్ వర్గాల ద్వారా సమాచారం అందుతోంది. ఇక జానకి పాత్రకు గాను ఆలియా భట్ ను సంప్రదించడం జరిగింది. ఇటీవలే బిడ్డకు జన్మనిచ్చిన ఆలియా మళ్లీ షూటింగ్స్ తో బిజీ అవుతుంది. అయితే రామాయణం సినిమాలో భర్తతో కలిసి నటించేందుకు ఆలియా నో చెప్పిందట. బిజీ షెడ్యూల్ అంటూ ఆమె నకి పాత్రను చేసేందుకు నో చెప్పిందని తెలుస్తోంది. ఆర్‌ఆర్‌ఆర్ సినిమాలో సీత పాత్రను చేసిన ఆలియా భట్ మెప్పించలేక పోయింది. ఆ పాత్ర ఆలియాతో పాటు ఆమె అభిమానులకు కూడా నిరాశను మిగిల్చింది. అందుకే జానకి పాత్ర ను చేసేందుకు ఆలియా కి ఆసక్తి లేదని తెలుస్తోంది. ముందు ముందు జానకి పాత్రకు మేకర్స్ ఎవరిని కన్ఫర్మ్ చేస్తారో చూడాలి.

## ఆదిపురుష్‌ను వదలని ట్రోలర్స్

### చంద్రయాన్‌తో పోలుస్తూ మరోమారు విమర్శలు



ప్రస్తుతం టెలివిజన్ మీడియా-సోషల్‌మీడియాలో ట్రెండింగ్ విషయం చంద్రయాన్-3 అన్న సంగతి తెలిసిందే. ఎక్కడ చూసిన ఇస్రో గొప్పతనాన్ని మెచ్చుకుంటూ ప్రశంసలు కురిపిస్తున్నారు. అలాగే ఈ చంద్రయాన్- 3 బడ్జెట్ ఖర్చు కడా చర్చనీయాశంగా మారింది. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) కేవలం రూ.615 కోట్ల బడ్జెట్‌తో చంద్రయాన్-3 కలను సాకారం చేసుకోవడం విశేషం. ఇదే సమయంలో కొంతమంది ట్రోలర్స్ ప్రభాస్ ఆదిపురుష్ ను మళ్లీ తెరపైకి తీసుకొచ్చారు. చంద్రయాన్ 3 బడ్జెట్ను ఆదిపురుష్‌తో పోలుస్తూ ఫుల్ ట్రోల్స్ చేస్తున్నారు. దాదాపు రూ.600-700కోట్లకు రూపొందిన ఆదిపురుష్ పేలవమైన కథ, విజువల్స్‌తో భారీ డిజాస్టర్‌ను అందుకున్న సంగతి తెలిసిందే. ఎన్నో విమర్శలను కూడా అందుకుంది. అయితే ఇప్పుడు అలాంటి అనవసరమైన సినిమాలకు అంత ఖర్చు పెట్టడం కన్నా చంద్రయాన్ లాంటి వాటికి ఆ డబ్బులిస్తే ప్రగతికి ఉపయోగపడుతుందని కొందరు ట్రోలింగ్ చేస్తున్నారు. రామాయణానికి మచ్చ తెచ్చే సినిమాల కన్నా సైన్స్ ఎక్స్ పెరిమెంట్లు నయమని అంటున్నారు. ఆదిపురుష్ కన్నా తక్కువ ఖర్చుతో ఇస్రో శాస్త్రవేత్తలు కొత్త చరిత్ర లిఖించారని, భారత జెండాను వినువీధుల్లో సగర్వంగా ఎగురవేశారని చెబుతున్నారు. అయితే ఇదే సమయంలో ఈ రెండిటినీ పోల్చడం సరికాదంటూ మరికొందరు అంటున్నారు.

# 7న వస్తోన్న మిస్టర్, మిసెస్ పోలిశెట్టి




యువ హీరోల్లో తన సినిమాలతోనే కాదు ఆన్ స్టేజ్ తన కామెడీతో కూడా అలరిస్తూ వస్తున్నాడు నవీన్ పొలిశెట్టి. జాతిరత్నాలు సినిమా చేసిన సందడి అంతా ఇంతా కాదు. ఆ సినిమా వల్ల నవీన్ కి యూత్ లో సూపర్ ఫాలోయింగ్ ఏర్పడింది. ప్రస్తుతం నవీన్ మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి సినిమాతో వస్తున్నాడు. ఈ సినిమా సెప్టెంబర్ 7న రిలీజ్ అవుతుంది. ఈ సినిమా ట్రైలర్ రిలీజ్ ఈవెంట్ రీసెంట్ గా జరిగింది. మామూలుగా అయితే ట్రైలర్ రిలీజ్ ని ఏ సెలబ్రిటీతోనే స్టార్ హీరోతోనో చేయిస్తారు. కానీ నవీన్ అందుకు భిన్నంగా తన సినిమాలను ఆదరిస్తున్న ఆడియన్స్ నుంచి ట్రైలర్ రిలీజ్ కు గెస్ట్ లను ఆహ్వానించాడు. ట్రైలర్ రిలీజ్ కు వచ్చిన ఆడియన్స్ లో ఇద్దరు మేల్ పర్సన్స్, ఇద్దరు ఫిమేల్ పర్సన్స్ ని స్టేజ్ మీదకు పిలిచాడు నవీన్. అంతేకాదు సినిమా ప్రేక్షకుల దగ్గరకు తీసుకెళ్లే మీడియా నుంచి కూడా ఇద్దరిని పిలవగా వారు కూడా స్టేజ్ మీదకు వచ్చారు. ఇక మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి నిర్మాత కూడా స్టేజ్ మీదకు రాగా అప్పుడు ఈ సినిమా ట్రైలర్ రిలీజ్ చేశారు. ఈవెంట్ ఆడియన్స్ చేత ట్రైలర్ రిలీజ్ చేయించడం కేవలం నవీన్ వల్లే అయ్యిందని చెప్పొచ్చు. సినిమాను ప్రేక్షకుల్లో తీసుకెళ్లేలా తన ప్రతి ప్రమోషనల్ థాట్ ఆడియన్స్ కు బాగా దగ్గరయ్యేలా చేస్తుంది. లేటెస్ట్ గా ఆ విషయాన్నే తన ట్విట్టర్ లో ప్రస్తావించిన నవీన్ ట్రైలర్ రిలీజ్ ఈవెంట్ లో తనకు నచ్చిన పార్ట్ ఇదే అని అన్నారు. అంతేకాదు నేటి నుంచి సినిమా ప్రమోషనల్ టూర్ మొదలవుతుందని మీ అందరినీ కలిసేందుకు మీ ఏరియాలకు వస్తున్నానని అన్నారు నవీన్. నవీన్ సరసన అనుష్క నటించిన మిస్ శెట్టి మిస్టర్ శెట్టి సినిమాను మహేష్ బాబు డైరెక్ట్ చేశారు. ఏజెంట్ ఆత్రేయ, జాతిరత్నాలు రెండు బ్యాక్ టు బ్యాక్ హిట్లతో సూపర్ ఫాం లో ఉన్న నవీన్ ఈ సినిమాతో కూడా హిట్ టా÷-గ్గ్ం÷ట్ పెట్టుకున్నాడు. రిలీజైన ట్రైలర్ కూడా ప్రామిసింగ్ గా ఉంది. తప్పకుండా సినిమా ప్రేక్షకులను ఎంట్టంల్గ÷న్ చేయడంలో సక్సెస్ అవుతుందని మేకర్స్ బలంగా నమ్ముతున్నారు.

# బోడుప్పల్‌లో అక్రమ షెడ్ పట్టించుకోని అధికారులు

- అనుమతి లేకుండా జనావాసాల మధ్య భారీ షెడ్లు
- ఒక్క నోటీసులతో సరిపెట్టిన టౌన్ ప్లానింగ్ అధికారులు
- పత్రికలో కథనం వచ్చినందుకే ఒక్క నోటీసు జారీ, లేకుంటే అంతే
- భారీగా అక్రమ సంపాదనకు అలవాటు పడ్డ మున్సిపల్ అధికారులు
- ఫోన్ ఎత్తని బోడుప్పల్ మున్సిపల్ కమిషనర్, టిపిఎస్ కావ్య




అక్రమ షెడ్డు నిర్మాణాలపై

చర్యలేవి.?

- అవినీతి అక్రమాలకు నిలయంగా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్
- ప్రజా ప్రతినిధుల కనుసైగల్లో అక్రమ షెడ్లు
- జనావాసాల మధ్య భారీ షెడ్ల నిర్మాణం
- మామూళ్లతో పట్టించుకోని టౌన్ ప్లానింగ్ అధికారులు

**బోడుప్పల్ (ప్రశ్న న్యూస్)** బీఆర్ఎస్ ప్రభుత్వ ఏర్పాటుతో అధికారులలో అవినీతి అక్రమాలు జోరుగా పెరిగాయి ఎక్కడ చూసినా ప్రభుత్వ స్థలాలు కబ్జా అక్రమ నిర్మాణాలు అక్రమ షెడ్లు లంచాలు లంచాలు అంటూ అధికారులు హాయిగా అవినీతికి పాల్పడుతున్నారు. పత్రికలో వచ్చినా కూడా అధికారులు స్పందించే స్థాయిలో లేకపోవడం వల్ల అవినీతి పాలనకు నిదర్శంగా మారిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. బోడుప్పల్ మునిసిపాలిటీ పరిధి 1 వ డివిజన్ చెంగిచర్ల నుండి బొల్లిగూడ వెళ్లే ప్రధాన రహదారిలో గ్రౌండ్ ఫ్లోర్ లో కమర్షియల్ షెటర్ నిర్మాణాలతో పాటు రెండవ అంతస్థులో భారీ అక్రమ షెడ్డు నిర్మిస్తున్నారని ప్రజా ప్రశ్న దినపత్రికలో నోటీసుతో

సరిపెట్టిన మున్సిపల్ అధికారులు అంటు స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బోడుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో ఎలాంటి అనుమతులు తీసుకోకుండా కమర్శియల్ షెటర్, షెడ్డు నిర్మిస్తున్నారని అధికారులకి పిర్యాదు చేసినప్పటికి చర్యలు తీసుకోకుండా అక్రమ నిర్మాణదారులకు పూర్తిగా సహకరిస్తున్నారని దీనితో మున్సిపాలిటీకి రావలసిన ఆదాయమునకు గండి పడుతుంది ప్రజలు పేర్కొంటున్నారు. అక్రమ షెడ్డు నిర్మాణాలకు బోడుప్పల్ మునిసిపల్ కార్పొరేషన్ అడ్డాగా మారిందని అడిగే వారు లేక అక్రమ షెడ్లు పుట్ట గొడుగుల్లా వెలుస్తున్నాయి. పాటించుకోవాల్సి టౌన్ ప్లానింగ్ అధికారులు ముందుగానే లంచాలు తీసుకొని అటు వైపు కన్నెత్తి కూడా చూడకపోవడంపై అక్రమార్కుల ఆగడాలు మితిమీరిపోతున్నాయి.. కంప్లైంట్ చేసిన తర్వాత కూడా అక్రమ నిర్మాణం పై చర్యలు తీసుకోకుండా ఒక్క నోటీసుతో సరిపెడుతున్నారు.

### ఫోన్ ఎత్తనీ కమిషనర్, సెక్షన్ ఆఫీసర్..



అక్రమ షెడ్ నిర్మాణం పై వివరణ కోసం బోడుప్పల్ మున్సిపల్ కమిషనర్ కు సెక్షన్ ఆఫీసర్ కావ్య కు "ప్రజా ప్రశ్ని దినపత్రిక" రిపోర్టర్ వివరణ కోసం పలుమార్లు ఫోన్ చేసిన ఫోన్ ఎత్తలేదని కనీసం మిస్ కాల్ చూసి ఫోన్ చేస్తారంటే అది కూడా చేయలేదు. అధికారులు ఫోన్ ఎత్తరు అక్రమాలు, అవినీతిపై స్పందించారు.? నోటీసులు కూడా జారీ చేయరు అధికారులు ఎవరి ఫోన్ ఎత్తుతారో వాళ్ళకే తెలియాలి. కనీసం ఫోన్ కూడా ఎత్తని అధికారులు ప్రజలకు అందుబాటులో ఎలా ఉంటారని ఏం సేవ చేస్తారని ఫోన్ కూడా ఎత్తని అధికారులు ప్రభుత్వ ఉద్యోగంలో ఉండి ఎవరిని ఉద్ధరిస్తారో వాళ్ళకే తెలియాలని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

# బీజేపీ భరోసా సభకు అమిత్ షా: కిషన్ రెడ్డి



**ఖమ్మం (ప్రశ్న న్యూస్):** కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా ఈ నెల 27న తెలంగాణలో పర్యటించనున్నట్లు బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి తెలిపారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... కేసీఆర్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. ఎన్నికలకు ముందు ఓటు బ్యాంకు రాజకీయాల కోసం యావత్ తెలంగాణను మోసం చేస్తోందన్నారు. రుణమాఫీ పేరుతో రైతులను మోసం చేస్తున్నారని విమర్శించారు. ధాన్యం కొనుగోలులో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని, సమగ్రమైన పంటల బీమా పథకం తెలంగాణలో అమలు చేయకపోవడం వల్ల రైతులు నష్టపోతున్నారన్నారు.రైతులకు ఉచితంగా ఎరువులు ఇస్తామని చెప్పి వెన్నుపోటు పొడిచారన్నారు. వ్యవసాయ పనిముట్లను సబ్సిడీపై అందించడం లేదన్నారు. రైతుల సమస్యలన్నింటికి రైతు బంధు పరిష్కారం కాదని తెలిపారు. తెలంగాణలోని లక్షలాది కౌలు రైతుల పరిస్థితి ఏమిటన్నారు. మహిళా రిజర్వేషన్లపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు మాట్లాడే నైతిక అర్హత లేదన్నారు. కేసీఆర్ తొలి కేబినెట్లో మంత్రి లేకుండా అయిదేళ్లు పాలించారని, టిక్కెట్లు ఇవ్వడంలోను మహిళలకు ప్రాధాన్యత లేదన్నారు. అలాంటి వారికి విమర్శించే హక్కు లేదన్నారు. అమిత్ షా పర్యటన గురించి మాట్లాడుతూ.. ఢిల్లీ నుండి ప్రత్యేక విమానంలో కేంద్ర హెూంమంత్రి విజయవాడకు వస్తారని, అక్కడి నుండి హెలికాప్టర్ ద్వారా భద్రాచలం వచ్చి, శ్రీసీతారామచంద్రస్వామిని దర్శించుకుంటారని తెలిపారు. ఆ తర్వాత ఖమ్మంలో రైతు గోస.. బీజేపీ భరోసా బహిరంగ సభలో పాల్గొంటారన్నారు.

## బీజేపీ కార్టూన్‌పై మండిపడ్డ కవిత



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్):** సోషల్ మీడియాలో తనను విమర్శిస్తూ బీజేపీ పెట్టిన కార్టూన్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తీవ్రంగా మండిపడ్డారు. మహిళలను అవహేళన చేస్తూ తప్పుడు వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. "ఇది చూడటానికి చాలా నిరుత్సాహంగా ఉంది. కానీ ఆశ్చర్యకరంగా ఏమీ లేదు. బీజేపీ నాపై చేస్తున్న దాడి.. మహిళలపై పాత మూస పద్ధతులను కొనసాగిస్తోందని తెలియజేస్తోంది" అని విమర్శించారు. అసమ్మతి తెలియజేసే వారి గొంతు నొక్కడానికి బీజేపీ చేస్తున్న ప్రయత్నాలు హాస్యాస్పదంగా ఉన్నాయని కవిత ఎద్దేవా చేశారు. "కార్టూన్ల కంటే గట్టిగా చర్యలు మాట్లాడుతాయి. కాబట్టి వేధింపులు ఆపి, మహిళా రిజర్వేషన్ బిల్లును ఆమోదింపజేసేందుకు పని ప్రారంభించండి" అని హితవుపలికారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల కోసం బీఆర్ఎస్ ప్రకటించిన జాబితాలో మహిళలకు తక్కువ సీట్లు కేటాయించారు. దీన్ని విమర్శిస్తూ బీజేపీ ట్వీట్ చేసింది. మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని కవిత ఢిల్లీలో గొంతెత్తినట్లు, తెలంగాణలో నిద్రపోతున్నట్లు ఓ కార్టూన్‌ను షేర్ చేసింది. దీనికి "33% రిజర్వేషన్‌పై కవిత మౌనం. బీఆర్ఎస్‌లో మహిళలకు దక్కని న్యాయం" అని క్యాప్షన్ ఇచ్చింది.

# బోడుప్పల్ ప్రభుత్వ భూమిలో కబ్జాదారులకు అడ్డ

- బోగస్ పత్రాలకు కోర్టు అనుమతులు
- కమిషనర్, తాహసిల్దార్, మేడిపల్లి సిఐ, పాశం మల్లేష్ నీ ఏమి చేయలేని అధికారులు
- కేసులకు భయపడే ప్రసక్తే లేదు పాశం మల్లేష్









**బోడుప్పల్ (ప్రశ్న న్యూస్)** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 13వ డివిజన్ సర్వేనెంబర్ 63/1 ప్రభుత్వ స్థలంలో రోజురోజుకు కబ్జాలు తీవ్రంగా జరుగుతున్నాయి. మేడిపల్లి తాహసిల్దార్ హాసినా కి ఫిర్యాదు చేసిన ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో భూ కబ్జాలు విపరీతంగా పెరుగుతూనే ఉన్నాయి. దేవేందర్ నగర్ డబల్ బెడ్ రూమ్ పక్కన హెచ్.ఎం.డి.ఏ.హుడా లే అవుట్ 30 పిట్ల్ రోడ్లో ప్రభుత్వ భూమిలో పాశం మల్లేష్, బోగస్ పట్టాలతో కబ్జాలు చేసి అందాలు కు, కొమురమ్మకు, అమ్మినాడు. కొండపోచమ్మ పక్కన మరో అక్రమ నిర్మాణం, కోర్టు ద్వారా నోటీసు తో అక్రమ నిర్మాణం చేస్తున్నారు. మరో రెండు చోట్ల రూములు నిర్మాణం చేసినారు. మరో మూడు బేస్ మిట్ లు నిర్మించినారు ప్రభుత్వ స్థలంలో బోగస్ పట్టాతో బెదిరింపులు, తీరా కోర్టును కూడా తప్పుదోవ పట్టించి ప్రభుత్వ స్థలం కబ్జా చేసి అమ్ముకోవడం జరుగుతుంది. దాదాపు ఇతనిపై తూ తూ మంత్రంగా మూడు కేసులు నమోదు చేసినారు. పోలిస్ అధికారులకు భయపడే ప్రసక్తే లేదని లక్ష రూపాయలు ఇస్తే అధికారులు ఆఫీస్ నుండి బయటికి రారు అని చెప్పుతూ ఎవ్వడు ఏమి చేసె దమ్ము లేదని దర్జాగా కబ్జాలు చేస్తూ లక్షలు దండుకుంటున్నారు. ఇతని వెనుక అధికార పార్టీ నాయకులు ఉన్నారని ధైర్యంతో కబ్జాలకు అలవాటు పట్టారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

గతంలో మేడిపల్లి తాహసిల్దార్ మేడిపల్లి పోలీసులకు రాతపూర్వంగా రాసిన ఇచ్చిన పోలీసులు ల్యాండ్ గ్రాబింగ్ కేసు నమోదు చేయకపోవడంతో అమాయక ప్రజలను మోసం చేస్తూ దర్జాగా తిరుగుతున్నారని బోడుప్పల్ యాదవ సంఘం ఫిర్యాదుతో ఒక్క అక్రమ నిర్మాణం పోలీస్ బలగాలతో కూల్చివేసిన అధికారులు మిగతావి ముహూర్తం ఎప్పుడు తెలవదని అధికారుల నిర్లక్ష్యం వల్లనే ప్రభుత్వ భూమి అవుతుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇక్కడ కబ్జాదారులకు అన్ని శాఖల అధికారులు సహకరించడం వలన రెచ్చిపోయి మరి కబ్జాలు చేస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు.

# కాప్రా సర్కిల్‌లో జోరుగా అక్రమ నిర్మాణాలు

- ఇంటి నిర్మాణాల దారులతో కుమ్మక్కైన మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు
- జిహెచ్ఎంసి ఆదాయానికి భారీగా గండి - కార్పొరేటర్ లోనే అక్రమ నిర్మాణాలు



**నాచారం (ప్రశ్న న్యూస్)** కాప్రా సర్కిల్ పరిధిలోని మల్లాపూర్, నాచారం డివిజన్లో అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. టౌన్ ప్లానింగ్ విభాగంలో పనిచేసే అధికారులు, స్థానిక కార్పొరేటర్లు కనుసనల్లో అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. అక్రమ నిర్మాణాలు నాచారం మల్లాపూర్ లో పుట్ట గొడుగు లా వెలుస్తున్నాయి. మల్లాపూర్ ఎస్వీ నగర్ రాయల్ చికెన్ సెంటర్ సమీపంలో ఇంటి నిర్మాణదారులు 100 గజాల్లో జి ప్లస్ టూ అనుమతి తీసుకుని అదనపు అంతస్తులు వేస్తున్నారు. ఎలాంటి సెట్ బ్యాక్ లేకుండా అదనపు అంతస్తులు నిర్మించడంతో కాకుండా పెంట హౌస్ నిర్మాణాలు చేపడుతున్నారు. నాచారం బాబా నగర్ చౌరస్తాలోని ఎలాంటి అనుమతులు లేకుండా కమర్షియల్ నిర్మాణాలు చేస్తూ అక్రమ నిర్మాణదారుడు ముందువైపు సున్నం వేసి మరి అక్రమ కమర్షియల్ నిర్మాణం చేస్తున్నారు అధికారులు కేవలం రెండు నోటీసులు జారీ చేసి కూల్చకుండా వదిలేయడం పను అనుమానాలకు తావిస్తుంది ఈ అక్రమ దుకాణాల లో ఓ రాజకీయ నాయకుని హస్తం ఉందని అక్రమ నిర్మాణదారుడు అధికారం కూడా లెక్కచేయడం లేదని ఆరోపణలు ఉన్నాయి ఏది ఏమైనా జిహెచ్ఎంసి పరిధిలోని అక్రమ నిర్మాణాల జోరు సాగుతోంది విజిలెన్స్ విభాగం నిద్రపోతుందని సానుకూల ఆరోపిస్తున్నారు. ఈ విషయమై అధికారుల దృష్టికి తీసుకెళ్లి పట్టించుకోవడం లేదు. నోటీసులు ఇవ్వవలసిన అధికారులు అక్రమ నిర్మాణం దారులతో కుమ్మక్కై లక్షల రూపాయలు దండుకుంటున్నారు. మున్సిపల్ విభాగంలో టౌన్ ప్లానింగ్ విభాగం బంగారు బాతు వంటి ది. అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాల్సిన అధికారులు టౌన్ ప్లానింగ్అధికారులు ఇంటి నిర్మాణాలు దారులతో కుమ్మక్కై ప్రభుత్వ ఆదాయానికి పెద్ద ఎత్తున గండి కొడుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా టౌన్ ప్లానింగ్ అధికారులు స్పందించి వెంటనే అక్రమ నిర్మాణాలను కూల్చి వేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.



Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588